
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 36.5
కనిష్ఠం 22.4

ANDHRAJYOTHY



నల్లగొండ

5

శనివారం 19 జూలై 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	563.10 (239.6552)	67,183	1800
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.40 (3.54)	236.57	139.84
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	151.934 (17.2013)	నిల్	4,000

చికెన్ ధరలు	లైవ్ : రూ.128	డ్రెస్ : రూ.191	స్కిన్‌లెస్ : రూ.215



ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు అధి కార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఆర్వోల నియామకం పూర్తయింది.
- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

- రెండు విడతలుగా ఎంపీటీసీ ఎన్నికలు
- ఇప్పటికే ఆర్వోల నియామకం పూర్తి
- షెడ్యూల్, నోటిఫికేషన్ రాగానే ప్రక్రియ షురూ

ఈ సంవత్సరం ఫిబ్రవరిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయని భావించడంతోపాటు అందుకు తగిన విధంగా అప్పటికే ప్రభుత్వం ఎన్నికల సామగ్రిని జిల్లాకు చేరవేసింది. ఇందులో ప్రధానంగా నామినేషన్ల ఫాంతోపాటు ఇతర మెటీరియల్ కూడా ఉంది. ఇప్పటికే చేరిన మెటీరియల్ భద్రంగా ఉన్న నేపథ్యంలో ఇతర సామగ్రి కొనుగోలుకు జిల్లాస్థాయిలో టెండర్లను నిర్వహిస్తారు. షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడిన అనంతరం నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు బ్యాలెట్ ముద్రణ ఉంటుంది. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతోపాటు జిల్లా పరిషత్ అధికారులు ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా అధికారులు పలుమార్లు సమీక్షలు చేపట్టారు.

రాష్ట్రంలోని అత్యధికంగా మండలాలు

రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అత్యధిక మండలాలు కలిగి ఉంది. మొత్తం 33 మండలాలకు జడ్పీటీసీలు, 33 ఎంపీపీలు, 353 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఎంపీటీసీ స్థానాలు అధికంగా ఉన్న నేపథ్యంలో రెండు విడతల్లో ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహించనున్నారు. ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం వెలువడుతుందనే దానిపై సర్వత్రా నెలకొంది. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల ఓటర్లకు సంబంధించి మొత్తం 10,78,335 మంది ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 5,33, 593మంది ఓటర్లుండగా, మహిళా ఓటర్లు 5,44,687 మంది ఉండగా ఇతర ఓటర్లు 55మంది ఉన్నారు. పోలింగ్‌స్టేషన్లను మొత్తం 1,925 ఏర్పాటు చేయనున్నారు. 400 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ స్టేషన్లు 150 ఉండగా, 401 నుంచి 500ఓటర్లు పోలింగ్ స్టేషన్లు 424 ఉన్నాయి. అదేవిధంగా 501 నుంచి 750మంది ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్ల సంఖ్య 1351 వరకు ఉన్నట్లు అధికారులు...

- మిగతా 8వ పేజీలో...

పల్లెల్లో మొదలైన స్థానిక సందడి



- రిజర్వేషన్ల కోసం ఎదురుచూపులు
- బీసీలకు పెరగనున్న ప్రాతినిధ్యం
- పోటీకి సై అంటున్న ఆశావహులు

స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు నెలాఖరులోగా ఖరారు చేయాలని కోర్టు ఆదేశించడంతో ప్రభుత్వం ఆ దిశగా కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఎంపీటీసీలు, జడ్పీటీసీలను గుర్తించింది. తొలుత పరిషత్ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అంతా భావిస్తున్నారు.
- (ఆంధ్రజ్యోతి-నిడమనూరు, పెద్దఅడిశర్లపల్లి)

గ్రామాల్లో స్థానిక ఎన్నికల కోలాహలం కూడా మొదలైంది. దీంతో ఆశావహులు సైతం పోటీకి సై అంటూ రిజర్వేషన్ల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. పల్లెల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్ల గురించే చర్చించుకుంటున్నారు. 42 శాతం రిజర్వేషన్ల కారణంగా బీసీలకు ఈసారి మరింతగా ప్రాతినిధ్యం పెరగనుంది. నిడమనూరు మండలంలో 29 గ్రామపంచాయతీలు, 13ఎంపీటీసీ స్థానాలున్నాయి. ఇందుకు గాను 65పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. మండలంలో మొత్తం 36,318 మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు 17,635 మంది కాగా మహిళలు 18,682 మంది ఉన్నారు. పురుషుల కంటే 1,047ఓట్లు మహిళలవి అధికంగా ఉన్నాయి. గతఎన్నికల్లో మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు జనరల్‌కు ఏడు, బీసీలకు మూడు, ఎస్సీలకు మూడు కేటాయించారు. ఊట్కూరు, వల్లభాపురం, మారుపాక సీట్లు బీసీలకు రిజర్వు చేయడం జరిగింది. ఈసారి ఐదు అంటే మరో రెండు ఎంపీటీసీ స్థానాలు అదనంగా బీసీలకు కేటాయించే అవకాశం ఉంది. అదేవిధంగా మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా బీసీలకు ఎనిమిది, ఎస్సీలకు ఆరు, ఎస్టీలకు ఒకటి, జనరల్ అభ్యర్థులకు 14పంచాయతీలు కేటాయించారు. బీసీలకు బంటువారిగూడెం, సోమారిగూడెం, ముకుందాపురం, వడ్డెరగూడెం, నందికొండవారిగూడెం, రాజన్నగూడెం, వెంకటాపురం, ఎర్రగూడెం ఎనిమిది పంచాయతీలు రిజర్వ్ చేశారు. ఈసారి అదనంగా మరో నాలుగు పంచాయతీలు బీసీలకు కేటాయించనున్నారు. రిజర్వేషన్లపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

పంచాయతీ పోరుకు సన్నాహాలు

పెద్దఅడిశర్లపల్లి: పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఇదిగో.. అదిగో..

- మిగతా 8వ పేజీలో...

ఎన్నికల నిర్వహణకు సిద్ధం



స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. మండలంలో ఓటరు జాబితాను సిద్ధం చేయడంతో పాటు పోలింగ్ బూత్‌లను కూడా గుర్తించాం. మొదట పంచాయతీ ఎన్నికలు జరుగుతాయా, పరిషత్ ఎన్నికలు జరుగుతాయా అనేది ప్రభుత్వ నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది.
- గుర్రం వెంకటేశం, ఎంపీడీవో, నిడమనూరు

పదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టైనా కట్టారా?



నాగార్జునసాగర్‌లో కృష్ణమ్మ పరవళ్లను తిలకిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- మేము వచ్చాకే వినియోగంలోకి 'సీతారామ'
- 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్/నాగార్జునసాగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): "పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ఒక్క ప్రాజెక్టునైనా నిర్మించారా? రూ.8,500కోట్లు ఖర్చు పెట్టి మొదలుపెట్టిన సీతారామ ప్రాజెక్టు ఎందుకూ పనికి రాకుండా చేశారు. మేము అధికారంలోకి రాగానే రూ.100 కోట్లు వెచ్చించి రాజీవ్ లింకు కెనాల్ ద్వారా గోదావరి నీటిని కృష్ణ కాలువలకు అనుసంధానం చేశాం"అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నాగార్జున జలవిద్యుత్ కేంద్రంలో మరమ్మతులు చేస్తున్న మొదటి టర్బైన్‌తోపాటు మిగిలిన ఏడు టర్బైన్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక విజయవిహార్ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఒక రోజు 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చిందని, గత ఏడాదితో పోలిస్తే 2000 మెగావాట్ల మేర అధికంగా డిమాండ్ ఉన్నప్పటికీ.. రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు సరఫరా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నాగార్జున సాగర్ జలవిద్యుదుత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర విద్యుత్తు సంస్థల అంచనా మేరకు 2030 నాటికి తెలంగాణకు 25 వేల మెగావాట్ల విద్యుత్తు అవసరమని, ఏటా 9.96 శాతం మేర డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. ఇక, 2034-35 నాటికి రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ 33,773 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 2030నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. కృష్ణాపై జూరాల నుంచి పులిచింతల వరకు, గోదావరిపై ఎస్సారెస్పీ మొదలుకుని ఇందిరాసాగర్ వరకు ఉన్న ప్రాజెక్టుల్లో రివర్స్ పంపింగ్ ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సౌరవిద్యుత్తును బ్యాటరీల్లో నిల్వ చేసి, అవసరమైనప్పుడు వాడుకునేలా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ వైపు దృష్టి సారించామన్నారు. సాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో మొదటి టర్బైన్ మరమ్మతు పనులు ఆలస్యం కావడంతో వచ్చిన నష్టాన్ని సదరు కాంట్రాక్టర్ నుంచి వసూలు చేయాలని జెన్‌కో సీఈని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జెన్‌కో సీఎండీ హరీష్ ఆయా ప్రాజెక్టుల వివరాలను డిప్యూటీ సీఎంనకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్‌కలెక్టర్ నారాయణఅమిత్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, నేనావత్ బాలునాయక్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, సీఈ నారాయణ, ఏఈలు వెంకటరమణ, ఎస్ఈ రఘురాం, జెన్‌కో సీఈ మంగేష్‌కుమార్, ఉపేందర్ పాల్గొన్నారు.

బుద్ధవనం సందర్శనకు మళ్లీ వస్తా

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం సందర్శనకు మళ్లీ వస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఆయన సాగర్ పైలాన్ కాలనీలో జలవిద్యుత్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం సాయంత్రం తిరుగు ప్రయాణంలో బుద్ధవనం ప్రాజెక్టుకు సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనంలో మహాస్తూపంలో ధ్యానం చేశారు. బుద్ధజ్యోతిని వెలిగించారు. సమావేశ మందిరంలో బుద్ధవనం డాక్యుమెంటరీని తిలకించారు.

'భూభారతి' రైతులకు వరం

- రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్



రైతువేదికలో మాట్లాడుతున్న భూమి సునీల్

కేతేపల్లి, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ధరణి స్థానంలో అమలులోకి తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతులకు వరంలాంటిదని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సాగు న్యాయయాత్ర శుక్రవారం కేతేపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులు, రైతు ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరణి కారణంగా గత ప్రభుత్వం రైతులను కోర్టు మెట్లు ఎక్కించిందన్నారు. లోపభూయిష్టమైన ధరణి స్థానంలో భూసమస్యలన్నీ రెవెన్యూ యంత్రాంగం పరిష్కరించేలా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతులు తమకున్న ఎలాంటి భూసమస్యకైనా భూభారతిలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. న్యాయపరమైన సలహాలు ఇచ్చేవారు లేక రైతులు అనేక రకాలుగా అన్యాయానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భూసమస్యలు, విత్తన చట్టం, సాగునీరు, పంట రుణాలు, పంటల బీమా, మార్కెట్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చట్టాలు ఉన్నా వారికి అవగాహన లేదన్నారు. రైతులకు ఆయా చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సాగు న్యాయయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు సునీల్ తెలిపారు. కార్యక్రమంలో భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ ఓఎస్డీ హరివెంకటప్రసాద్, ఏవో బి.పురుషోత్తం, ఆర్ఐ వెంకన్న, ఏఈవోలు బాలరాజు, నాగరాజు, వీరేశం, రైతులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్



సమావేశంలో మాట్లాడుతున్న దీపక్ జాన్

నల్లగొండటౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): క్రైస్తవ మైనార్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్ అన్నారు. జిల్లా కేంద్రంలో పలు చర్చీలను శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం దేవరకొండ రోడ్డులో గల చర్చిలో వివిధ చర్చీలకు చెందిన పాస్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా బరియల్ గ్రౌండ్స్ అభివృద్ధికి, పాత చర్చీల మరమ్మతులకు, కొత్త చర్చీల నిర్మాణాలకు నిధులను కేటాయించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కార్పొరేషన్ ద్వారా విడుదల చేసే స్కాలర్‌షిప్‌లను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అదేవిధంగా సివిల్స్, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిషప్ మహాఘణ ధమన్‌కుమార్, రెవరెండ్ ఫాదర్ అల్లారెడ్డి, ఫాదర్ బాల, బ్రదర్ ఇన్నా, పాస్టర్లు క్రిస్టఫర్లు, ఎ.జోసఫ్, బాలస్వామి, కిరణ్, క్రిస్టియన్ నాయకుడు పసల శౌరయ్య, ఎన్‌డీఎస్ఎస్ డైరెక్టర్ ఆర్. చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

'యూ సీటింగ్'తో ఆత్మవిశ్వాసం

- దామెర బీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో అమలు



దామెరబీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో యూ సీటింగ్‌లో కూర్చున్న విద్యార్థులు

మర్రిగూడ, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో యూ సీటింగ్ విధానాన్ని అమలు చేశారు. ఉపాధ్యాయులు శుక్రవారం విద్యార్థులను యూ ఆకారంలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ యూసీటింగ్ విధానం బాగుందని, ముఖ్యంగా తరగతి గదిలో కృత్యాధార బోధనకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. పిల్లల్లో అసమానతలు తొలగిపోయి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టీచర్లు వై.మంజులత, వెంకట్‌కుమార్‌నాయక్, శ్రీనివాస్, మీనా పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో



తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

కట్టంగూరు, జూలై 18(ఆంధ్రజ్యోతి): కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డీఈవో భిక్షపతి అన్నారు. మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గుణాత్మక విద్య అమలు, విద్యార్థుల స్థాయిని అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం వంట గదిని పరిశీలించారు. భోజనం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు. అంతకు ముందు కలిమెరలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో వెంట ఎంఈవో అంబటి అంజయ్య, కేజీబీవీ ఎస్‌వో నీలాంబరి, కలిమెర పాఠశాల హెచ్‌ఎం నర్రా సరళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇన్‌స్పైర్- మనక్

నల్లగొండటౌన్: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి ఇన్‌స్పైర్- మనక్ అవార్డులు ఉపయోగపడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి అన్నారు. ఇన్‌స్పైర్- మనక్ అవార్డుల కోసం ఆన్‌లైన్ నామినేషన్ ప్రక్రియపై డైట్ కళాశాలలో శుక్రవారం సైన్స్ ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల నుంచి సేకరించిన ఉత్తమ ఆలోచనలను ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులు ఆగస్టు 6వ తేదీలోపు ఇన్‌స్పైర్ యాప్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఇన్‌స్పైర్- మనక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో నవమి ఫౌండేషన్ శ్రవణ్, జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి, జిల్లాలోని సైన్స్, గణిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'బనకచర్ల'పై ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నల్లగొండరూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రితో నిర్వహించిన చర్చలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టుపై కొన్ని నిర్ణయాలు జరిగాయని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ మంత్రి రామానాయుడు ప్రకటన చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై సమావేశం జరిగి ఉంటే ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, రాష్ట్రానికి వరద, మిగులు జలాలపై స్పష్టమైన వాటాలను తేల్చాలన్నారు. కేంద్రంలోని బీజేపీ రాష్ట్రాల మధ్య వివాదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ఆ బిల్లును రాష్ట్రపతి, కేంద్రప్రభుత్వం ఆమోదిస్తున్నారా.. లేక వ్యతిరేకిస్తున్నారా అనే స్పష్టత ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రియాంకగాంధీని తీసుకొచ్చి మేనిఫెస్టో ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 18 నెలలవుతున్నా ఉద్యోగ క్యాలెండర్ ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, లేకపోతే నిరుద్యోగులు చేసే ప్రతీ పోరాటానికి సీపీఎం అండగా ఉంటుందన్నారు. కులాంతర వివాహ చట్టం తేవాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో జరిగిన పరువు హత్యకు కారకులైన వారిని శిక్షించాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చి 10 నుంచి 12 గంటల వరకు అమలుచేసి శ్రమ దోపిడీ చేయాలని చూస్తున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా పని గంటలు పెంచి పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని, వీటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డబ్బీకార్ మల్లేష్, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, ప్రభావతి, వి.వెంకటేశ్వర్లు, ఎండి.హాశం, చిన్నపాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నారుమడులను రక్షించాలి



వరదకాల్వలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు

మాడ్గులపల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): వరదకాల్వకు నీటిని వదిలి నారుమడులు ఎండిపోకుండా రక్షించాలని రైతుసంఘం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని వరదకాల్వ వద్ద శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో సరిపడా నీరు ఉన్నందున వరదకాల్వ ద్వారా మోటార్ల సహాయంతో నీటిని విడుదల చేయాలని కోరారు. వరదకాల్వ కింద ఇప్పటికే రైతులు నార్లు పోసుకున్నారని, నీరందకపోవడంతో ఎండిపోయే దశలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వరదకాల్వ ద్వారా నీటిని విడుదల చేసి కాల్వ కింద ఉన్న చెరువులు, కుంటలను నింపాలని కోరారు. అంతేకాక వరదకాల్వలో మొలిచిన పిచ్చి మొక్కలను తొలగించి నీరు చివరి భూములకు సజావుగా నీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పుల్లెంల శ్రీకర్, లింగయ్య, రవి, శ్రీరాములు, కొండయ్య, ఎల్లయ్య, సైదిరెడ్డి, జానయ్య, కట్టా వెంకట్‌రెడ్డి, ఊర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

శాకంబరీదేవీగా..



నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్‌లో మహేశ్వరి అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో పూజించారు. ఆషాఢ మాసం సందర్భంగా శాకంబరి దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
(ఆంధ్రజ్యోతి-నల్లగొండ కల్చరల్)

విశ్రాంత సైనికుడు రాజేష్ మృతి

● 2016 సర్జికల్ స్ట్రైక్‌లో కీలకపాత్ర ● నేడు భువనగిరిలో అంత్యక్రియలు



రాజేష్(ఫైల్‌ఫొటో)

భువనగిరి టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణానికి చెందిన విశ్రాంత సైనికుడు తునికి రాజేష్(44) శుక్రవారం మృతి చెందారు. రెండు నెలల కిందటే ఉద్యోగ విరమణ చేశారు. ఢిల్లీలోని ఆర్మీ ఆస్పత్రిలో ఇటీవలే కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స జరగగా చికిత్సపొందుతూ ఆస్పత్రిలో మృతి చెందారు. 2016 సెప్టెంబర్‌లో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం జరిపిన సర్జికల్ స్ట్రైక్‌లో పారా రెజిమెంట్ సైనికుడిగా కీలకపాత్ర పోషించారని సన్నిహితులు తెలిపారు. రాజేష్ తండ్రి తునికి నరసింహ సైన్యంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఆయన మృతి చెందారు. సోదరుడు కిషోర్ కూడా విశ్రాంత సైనికుడే. రాజేష్‌కు ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారు. భువనగిరి ధోబీవాడలోని స్వగృహం నుంచి శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా రాజేష్ మృతికి పలువురు సంతాపం తెలిపారు.

చేపలవేటకు వెళ్లి చెరువులో గల్లంతు



కోమటికుంట చెర్వులో గల్లంతైన వ్యక్తి కోసం గాలిస్తున్న రెస్క్యూటీం

పాలకవీడు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో చేపలవేటకు వెళ్లిన చెరువులో గల్లంతయ్యాడు. ఎస్‌ఐ కోటేష్, స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పాలకవీడు మండలం కోమటికుంట గ్రామానికి చెందిన రాతికింద లింగయ్య(57) భార్యతో కలిసి గురువారం రాత్రి అదే గ్రామశివారులోని చెర్వులో చేపల వేటకు వెళ్లాడు. అదే సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షం రావడంతో నీటిలో పడిపోయాడు. గమనించిన భార్య గ్రామస్థులకు సమాచారం తెలిపింది. వెంటనే స్పందించిన గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని చెర్వులో వెతికారు. రాత్రి సమయం కావడంతో వెతుకులాట ఇబ్బందిగా మారింది. దీంతో తెల్లవారుజామున పడవల సహాయంతో వలలు వేసి వెతికినా లింగయ్య ఆచూకీ లభించలేదు. దీంతో సమాచారాన్ని రెస్క్యూ టీంకు అందించారు. శుక్రవారం ఉదయం నుంచి 12 గంటలుగా రెస్క్యూం టీం వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో కుటుంబసభ్యులు, గ్రామస్థులు పడిగాపులు కాస్తున్నారు. గల్లంతైన లింగయ్య ఆచూకీ లభ్యమయ్యే వరకు రెస్క్యూ టీం పనిచేస్తుందని ఎస్‌ఐ కోటేష్ తెలిపారు.

మతిస్థిమితం లేని వ్యక్తి దారుణహత్య

బచ్చన్నపేట, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని చౌరస్తా సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనంలో మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేటకు చెందిన బత్తుల రాజిరెడ్డి(50) బతుకు దెరువు కోసం 25ఏళ్ల క్రితం బచ్చన్నపేటకు వచ్చి పలు హోటళ్లలో పనిచేస్తుండేవాడు. కొన్నేళ్లుగా మతిస్థిమితం సరిగాలేక రోడ్ల వెంట తిరుగుతూ, రాత్రివేళ తనకు తోచిన ప్రదేశంలో నిద్రిస్తుండేవాడు. శుక్రవారం ఉదయం చౌరస్తా సమీపంలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌లో తలపై బలమైన గాయాలై రక్తపు మడుగులో మృతిచెంది ఉన్నాడు. కర్రలు, రాళ్లతో తలపై బాది చంపినట్టు స్థానికులు చర్చించుకుంటున్నారు. రాజిరెడ్డి అవివాహితుడు కాగా, అతడి సోదరుడు జోగిరెడ్డి, చెల్లెలు వరలక్ష్మీ ఆలీంపూర్‌లో ఉంటున్నారు. మతిస్థిమితంలేని వ్యక్తిని చంపాల్సిన అవసరం ఏమొచ్చిందనే విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. సీఐ అబ్బయ్య, ఎస్‌ఐ ఎస్‌కే హమీద్ సంఘటనా స్థలానికి చేరుకుని, జాగిలాలను రప్పించి పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా విచారణ జరుపుతున్నారు. రాజిరెడ్డి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లిదండ్రులపై దివ్యాంగురాలి ఫిర్యాదు

మఠంపల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : తల్లిదండ్రుల వద్ద దాచిన సొత్తు, భూమి పత్రాలను తిరిగి ఇవ్వడంలేదని సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పోలీస్‌స్టేషన్‌లో ఓ కుమార్తె శుక్రవారం ఫిర్యాదుచేసింది. ఎస్‌ఐ బాబు, ఫిర్యాదురాలు బక్కమంతులగూడెం గ్రామానికి కాసాని రేణుక తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రేణుకకు 20 ఏళ్ల కిందట పెళ్లి కాగా, ఆ తర్వాతతో పలుకారణాలతో భర్తతో విడాకులు తీసుకుని ఒంటరిగా జీవిస్తోంది. ఆ సమయంలో భర్త నుంచి వచ్చిన నగదు, నగలు, భూమి పత్రాలను తల్లిదండ్రులు వద్ద దాచింది. అవసరాల నిమిత్తం తిరిగివ్వాలని కోరినా ఇవ్వకుండా తల్లిదండ్రులు సైదులు, పద్మ మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్నారని రేణుక ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం మఠంపల్లి పోలీసులకు ఫిర్యాదుచేసింది. తనకేం జరిగినా పూర్తి బాధ్యత వాళ్లదే అని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ బాబు తెలిపారు.



పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లేఖను చూపిస్తున్న రేణుక

బేతవోలుకు మలక్‌పేట పోలీసులు?

చిలుకూరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని మలక్‌పేటలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చందునాయక్ హత్య కేసును విచారిస్తున్న పోలీసులు గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలానికి వచ్చినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. హత్యోదంతంలో నిందితులుగా ఉన్న వారు చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చినట్లుగా తెలిసింది. వారిని గాలిస్తున్న మలక్‌పేట పోలీసులు స్థానిక పోలీసుల సహాయంతో పట్టుకునేందుకు బేతవోలుకు రాగా అప్పటికే వారు గ్రామం నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. వారి బంధువులను విచారించగా సాధారణంగా బంధువులు కావటంతో తమ ఇంటికి వచ్చారని, ఉదయాన్నే వెళ్లిపోయారని చెప్పడంతో మలక్‌పేట పోలీసులు వెనుతిరిగిరినట్లు తెలుస్తోంది.

అనుమతి లేకుండా కలపరవాణా చేస్తే కఠినచర్యలు

హుజూర్‌నగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : అనుమతులు లేకుండా మామిడి చెట్లతో పాటు ఇతర కలపను రవాణా చేయాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ అటవీ క్షేత్ర అధికారి ఎస్ ఆనందరెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు. అటవీ శాఖ నుంచి ఎన్‌వోసీ పొందిన తరవాతనే కలప రవాణా చేయాలని పేర్కొన్నారు. కొందరు దళారులు రైతుల తోటలలో చెట్లను అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నామని చెప్పి ఎలాంటి అనుమతి లేకుండా రవాణా చేస్తున్నారన్నారు. కొన్నిచెట్లకు మాత్రమే రుసుం చెల్లించి ఎటువంటి అనుమతిపత్రాలు లేకుండా కలపను అక్రమంగా తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు తాము తొలగించుకోదలచిన చెట్లకు టీజీఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో ఫీజు చెల్లించి తొలగించుకోవాలని కోరారు. ఎన్‌టీపీఎస్ నుంచి ఎన్‌వోసీ తీసుకొని కలప రవాణా చేసుకోవాలన్నారు. అనుమతి లేకుండా కలపను తరలించే రైతులపై తెలంగాణ రాష్ట్ర అటవీ చట్టం 1967, వాల్టా యాక్టు 2002 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమంపై ఎవరికైనా సందేహాలు ఉన్నా, సలహాల కోసం అటవీశాఖ సిబ్బందిని సంప్రదించాలని ప్రకటనలో కోరారు.

రోడ్డు పనులు అడ్డుకున్న రైతులు

హుజూర్‌నగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారంలో రోడ్డు పనులను రైతులు శుక్రవారం అడ్డుకున్నారు. వేపలసింగారం నుంచి కందిబండ వరకు రూ.2.3 కోట్లతో మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మిస్తున్నారు. కాగా కాంట్రాక్టర్ రోడ్డు పనుల కోసం పొలాల్లో గుంతలు తీసి మట్టిని తరలిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. మట్టిని తీస్తున్న ఎక్స్‌కవేటర్లను అడ్డుకున్నారు.



ఎక్స్‌కవేటర్‌ను అడ్డుకుంటున్న రైతులు

దీంతో రైతులకు, పనులు చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల మధ్య వాగ్వాదం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా రైతుల పట్టా పొలంలో సుమారు 10 అడుగుల లోతు గుంతలు తీసి మట్టిని తరలిస్తున్నారని రైతులు ఆరోపించారు. పొలాల్లో గుంతలు పూడ్చాలంటే ఎకరానికి రూ.20వేలు ఖర్చవుతుందని ఆందోళన చేశారు. కార్యక్రమంలో రైతులు ఆదూరి నగేష్, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, శ్రీనినవాసరెడ్డి, యలమంద, నాగరాజు, శ్రీనివాసు, శంభిరెడ్డి, సోమిరెడ్డి, సావిత్రమ్మ, లక్ష్మమ్మ, బండారు గోపి, చింతిర్యాల శ్రీనివాసు పాల్గొన్నారు.

‘అభ్యుదయ’ సేవ



తాటిపాముల గ్రామంలో చెక్ అందజేస్తున్న యూత్ సభ్యులు

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలోని అభ్యుదయ యువజన సమైక్య యూత్ సామాజిక సేవలో ముందుకు సాగుతూ పలువురి ప్రశంసలు అందుకుంటోంది. 1999లో 25 మందితో మొదలైన సమైక్య ప్రస్తుతం 150 మందికి చేరింది. గ్రామంలోని ఏ పేదవారికి కష్టం వచ్చినా మేమున్నామంటూ సభ్యులు అండగా నిలుస్తున్నారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి-తిరుమలగిరి రూరల్)

యువజన సమైక్య యూత్ సామాజిక, పర్యావరణ అంశాలపై కృషి చేస్తోంది. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, తల్లిదండ్రులు లేని పిల్లలకు చదువుకు తోడ్పాటు అందించడం, ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు వెళ్లేలా అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నారు. ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వచ్చినా యూత్ సభ్యులు తలా కొంతడబ్బు వేసుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటున్నారు. యూత్ వ్యసనాలకు ఆకర్షితులకు కాకుండా గ్రామంలోని యువకులు సామాజిక అంశాలపై మక్కువ చూపుతుండటం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఒకప్పుడు చదువు- వెలుగు కార్యక్రమం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ గ్రామం నుంచి ప్రారంభమైంది. ఇక్కడి నుంచే రాష్ట్ర, జిల్లా కోఆర్డినేటర్లు, కళారూపాల సారథులుగా ఎదిగారు. 400 మంది కళాకారులు ఉన్న ఈ గ్రామంలో ఏ పేదకు ఇబ్బందివచ్చినా ఆదుకోవడం ఆదర్శంగా నిలుస్తోంది.

ప్రతీ ఒక్కరికీ అవకాశం

సమైక్య యూత్‌లో బాధ్యతలను అందరికీ వచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రతీ ఏడాది సంక్రాంతి మరుసటి రోజు గ్రామంలో సమావేశమవుతారు. గత ఏడాది అధ్యక్ష, ఉపాధ్య, కార్యదర్శి, కోశాధికారితో పాటు కమిటీ సభ్యులందరూ కమిటీ నుంచి వైదొలుగుతారు. ఇతరులకు అవకాశం కల్పిస్తారు. దీంతో సంఘంలోని ప్రతీ సభ్యుడికి ఏదో సందర్భంలో బాధ్యత అనేది రావడం వల్ల సమైక్య పట్ల గౌరవం పెరుగుతుంది.



విజేతలకు బహుమతుల అందిస్తున్న సభ్యులు

ఒక్కతాటిపై ఉంటాం



సమైక్య 1999లో 25మందితో ఏర్పాటైంది. నాటి నుండి నేటి వరకు పార్టీలకు అతీతంగా ఉంటూ, గ్రామ యువకులంతా ఒక్కతాటిపై ఉంటాం. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ఆదర్శంగా ఉంటున్నా

- రేగుల మహేందర్, అభ్యుదయ యువజన సమైక్య యూత్ అధ్యక్షుడు.

ఎన్నోకుటుంబాలకు ఆసరాగా నిలిచాం



గ్రామంలోని పేద వారు ఎవరు మృతి చెందినా, అంగవైకల్యం చెందినా యూత్ సభ్యులం వెంటనే స్పందించి ఆర్థికసహకారం చేస్తూ ఎన్నో కుటుంబాలకు ఆసరాగా నిలిచాం. ఆ కుటుంబంలో జరిగిన నష్టాన్ని బట్టి ఆ కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందిస్తాం. ఇలా సేవ చేయడంలో ఎంతో ఆనందాన్ని పొందుతున్నాం. ఈ మధ్య కాలంలో భూమి, జాగ లేని కుటుంబయాజమాని మృతి చెందడంతో అతడి కుమార్తె పేరు మీద పోస్టాఫీసులో రూ.2 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆసరాగా నిలిచాం

- దయాయాదవ్, మాజీ అధ్యక్షుడు.

అండగా నిలిచారు



నా భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. యువజన సమైక్య యూత్ సభ్యులంతా అండగా నిలిచారు. నా కుమార్తె పేరు మీద రూ.2 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి నా కుటుంబానికి అండగా నిలిచారు. వారికి నా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. ఇలా యువకులంతా కలిసి గ్రామంలోని పేదలను ఆదుకోవడం అభినందనీయం.

-కారుపోతుల లాస్య, గ్రామస్థురాలు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు



చౌటుప్పల్ సమీపంలోని పంతంగి టోల్‌గేట్ వద్ద నాకాబందీ నిర్వహిస్తున్న పోలీసులు

చౌటుప్పల్ రూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద శుక్రవారం చౌటుప్పల్ పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి, డ్రగ్స్, మారణాయుధాల సరఫరాపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి / రామన్నపేట : రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం భూదాన్‌పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామం నుంచి కవాడిపల్లి గ్రామం వరకు పోలీసులు నాకాబందీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ రాములు, ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి, పోలీసు సిబ్బబంది పాల్గొన్నారు. ప్రతీ వాహనదారుడు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు కోరారు. రామన్నపేట పట్టణ శివారులోని ఓ ఫంక్షన్‌హాల్ వద్ద శుక్రవారం నాకబందీ చేపట్టారు. సరియైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 10 మోటార్ సైకిళ్లను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ డీ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

నకిరేకల్‌లో గంజాయి ముఠా అరెస్టు

● 10 మంది రిమాండ్

● పరారీలో ముగ్గురు



నకిరేకల్‌లో గంజాయి ముఠా వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నకిరేకల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తూ, తాగుతున్న పది మంది ముఠాను నల్లగొండ జిల్లా నకిరేకల్ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి వెల్లడించారు. నకిరేకల్ శివారులోని సాయిప్రియ హోటల్ వెనుక గడ్డివాము పక్కన ఓ ఇంట్లో గంజాయి విక్రయిస్తున్నార్న సమాచారం మేరకు గురువారం తనిఖీలు చేసి 10మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా, నకిరేకల్‌కు చెందిన కిషోర్‌టండన్ స్థానికంగా ఉన్న డెయిరీఫాంలో కారు డ్రైవర్‌గా పనిచేస్తూ గంజాయి పీల్చేందుకు అలవాటు పడ్డాడు. డబ్బులు అధికంగా సంపాదించాలనే ఆశతో ఒడిశా రాష్ట్రానికి చెందిన గేల్నాక వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి నకిరేకల్ రైస్‌మిల్లులో పనిచేస్తున్న వారికి విక్రయించాడు. మిల్లులో పని చేసే వారితో పాటు నకిరేకల్‌కు చెందిన వారికి విక్రయించాడు. మిల్లులో పనిచేస్తున్న అర్జున్‌కుమార్, అనిల్ మన్నన్, అబ్బు, వికాస్‌లు ఒక్కరికి 500 గ్రాముల చొప్పున, నకిరేకల్‌కు చెందిన క్రాంతి, సంతు, అఖిల్‌రెడ్డి, సియాం, శ్రీకాంత్, నాగేందర్ మరికొంత మందికి 50 గ్రాముల ప్యాకెట్లను అమ్మినట్లు విచారణలో తేలిందని డీఎస్పీ తెలిపారు. ఈ ఘటనలో మొత్తం 13 మందిలో 10మందిని అరెస్టు చేశామని మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. వారినుంచి 3.300 కిలోల గంజాయిని పట్టుకున్నామని, వాటి విలువ రూ.83 వేలు ఉంటుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో సీఐ రాజశేఖర్‌రెడ్డి, రూరల్ సీఐ కొండల్‌రెడ్డి, ఎస్‌ఐ లచ్చిరెడ్డి, పోలీసు సిబ్బంది వై.వెంకటేశ్వర్లు, సుధాకర్, ఎం.సురేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న ముగ్గురి రిమాండ్

తిరుమలగిరి(సాగర్), జూలై 18 (ఆంధ్రజ్యోతి) : గంజాయితో పట్టుబడిన ముగ్గురిని నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్) పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం ఎస్‌ఐ వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రం శివారులో కొందరు గంజాయి సేవిస్తున్నారని సమాచారం మేరకు సంఘటనా స్థలానికి వెళ్లామన్నారు. చందూరు మండలం కోటయ్యగూడెం గ్రామానికి చెందిన శివరాత్రి దుర్గాప్రసాద్, తిరుమలగిరి గ్రామానికి చెందిన వరికుప్పల దిలీప్‌కుమార్, వరికుప్పల ప్రశాంత్‌లతో పాటు చిలకాపురం గ్రామానికి చెందిన తుడుం ధనుంజయలు గంజాయి సేవిస్తున్నారని తెలిపారు. వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా ధనుంజయ్ పారిపోయాడని, మిగతా ముగ్గురు నుంచి 96 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, ఒక బాంగ్ బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. నిందితుల విచారణ సందర్భంగా మండలంలో 10 మంది వరకు గంజాయి సేవించే వారున్నట్లు గుర్తించామన్నారు. వారిని కౌన్సెలింగ్ కేంద్రానికి పంపిస్తామని ఆయ తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయించినా, రవాణా చేసినా వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నిందితులను నిడమనూరు కోర్టులో రిమాండ్‌కు పంపించామన్నారు.

భువనగిరిలో రెండిళ్లలో చోరీ

భువనగిరి టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట జిల్లాకేంద్రం భువనగిరి పట్టణ హౌసింగ్ బోర్డులో శుక్రవారం తెల్లవారుజామున రెండిళ్లలో దొంగలు చోరీలకు పాల్పడ్డారు. మూడో ఇంటిలో చోరీకి యత్నించారు. దొంగల కదలికలు సీసీ కెమెరా ఫుటేజీలో నిక్షిప్తమయ్యాయి. భువనగిరి రూరల్ హెడ్‌కానిస్టేబుల్ వెంకన్న ఇంటిలో అద్దెకు ఉంటున్న మోటకొండూరు ఎంపీడీవో ఇందిర ఇంటికి తాళం వేసి ముందురోజు ఊరికి వెళ్లింది. ఇదే దొంగలు ఇంటి తాళం పగులగొట్టి రూ.5లక్షల విలువైన 5 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. అదే బస్తీలోని వెంకట్‌రెడ్డి ఇంటిలోకి కూడా ఇదేతరహాలో ప్రవేశించి రూ.40వేల నగదును అపహరించారు. మరో ఇంటిలో చోరీకి ప్రయత్నించినా ఫలించలేదు. చోరీలు జరిగినట్లు గమనించిన బాధితులు పట్టణ పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో పోలీసు అధికారులు సంఘటనా స్థలాలను సందర్శించి ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



దొంగలు ఎంపీడీవో ఇంట్లో చిందరవందరగా వేసిన వస్తువులు

● జనగాం జిల్లాలో చిట్యాల వాసి చోరీలు



జనగాం జిల్లా నెక్కొండ పోలీసుస్టేషన్‌లో నిందితుడి అరెస్టు చూపుతున్న ఏసీపీ రవీందర్‌రెడ్డి

నెక్కొండ, జూలై 18 (ఆంధ్రజ్యోతి):తాళం వేసిన ఇళ్ల లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న దొంగను శుక్రవారం అరెస్టు చేసినట్లు జనగాం జిల్లా నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరెడ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ భీర్రు రమేశ్‌బాబు జల్సాలకు అలవాటుపడి ఇటీవల నెక్కొండ, జనగామ పట్టణాల్లోని ఇళ్లలో చోరీలకు పాల్పడుతుండగా అతడిని పోలీసులు పట్టుకున్నారన్నారు. నెక్కొండకు చెందిన బండారు కొమురయ్య ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితుడు 12 తులాల బంగారు నగలు, 33 తులాల వెండి వస్తువులను చోరీ చేసినట్లు తెలిపారు. అలాగే జనగామ ప్రాంతంలోని పలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడి 6.6 తులాల బంగారు నగలు, 65 తులాల వెండి వస్తువులు దొంగిలించగా నిందితుడు నుంచి రికవరీ చేశామన్నారు. నిందితుడిని పట్టుకున్న నెక్కొండ ఎస్‌ఐ మహేందర్, హెచ్‌సీ అక్బర్‌పాషా, పీసీలు బీ రమేశ్, సాంబయ్య, స్వామి, సీసీఎస్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

కనగల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కనగల్ మండలం ఇరుగంటిపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో రైతు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఇరుగంటిపల్లి గ్రామానికి చెందిన బొప్పిడి సత్తిరెడ్డి (79) రెండు ఎకరాలు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం నాటు వేయించేందుకు ఉదయం 8 గంటల సమయంలో వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. తండ్రి ఇంటికి రాకపోవడంతో కుమారుడు జానిరెడ్డి ఉదయం 11గంటలకు పొలం వద్దకు వెళ్లాడు. సత్తిరెడ్డి పొలంలో విగతజీవిగా పడిపోయి కనిపించాడు. కుడిచేతికి సర్వీస్ వైర్ తగిలి ఉండటాన్ని గమనించి విషయాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సమాచారం అందించాడు. అనంతరం వారు అక్కడికి చేరుకుని విద్యుత్‌సరఫరాను నిలిపివేసి సత్తిరెడ్డిని నల్లగొండ ప్రభుత్వ ఆసపత్రికి తరలించారు. ఆస్పత్రిలో పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కుమారుడు జానిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. నల్లగొండ ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. మృతుడు సత్తిరెడ్డికి భార్య లక్ష్మమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు.

ఇసుకను డంప్ చేసిన వ్యక్తిపై కేసు

అడ్డగూడూరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ఇసుకను అక్రమంగా డంప్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు అడ్డగూడూరు మండలం చిర్రగూడూరు గ్రామానికి చెందిన కూటికంటి రమేష్ ఇంటి వద్దకు పోలీసులు వెళ్లి అక్కడ పరిశీలించారు. ఇసుకను డంప్ చేసి అక్రమంగా తరలించడానికి ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకుని విచారించినట్లు ఎస్‌ఐ తెలిపారు. అదే గ్రామానికి చెందిన బండి సాయి కుమార్ చిర్రగూడూరు బిక్కేరు వాగు నుంచి ప్రభుత్వ అనుమతి, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా చుట్టుప్రక్కన గ్రామాలకు ఇసుకను అక్రమంగా రవాణా చేసున్నారని ఎస్‌ఐ తెలిపారు. డంప్ చేసిన 24 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని, సుమోటగా కేసు నమోదు చేసినట్ల ఎస్‌ఐ తెలిపారు.

ప్రైవేట్‌లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



సూర్యాపేటలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ ఆ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి

సూర్యాపేటఅర్బన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చంద్రపుల్లారెడ్డి విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 23న వామపక్షవిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని నిర్లక్ష్యం చేస్తోందన్నారు. సమావేశంలో నాయకులు పిడమర్తి భరత్, పులుసు శ్రవణ్, దూదిపాళ ప్రవీణ్, మందిడి శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఔదార్యం..చెర్వుకు 'జలమార్గం'

- గోపలాయపల్లి వద్ద కాల్వ తవ్వేందుకు రైతుల అంగీకారం
- ప్రాజెక్టు అధికారుల సూచనతో మొదలైన కాల్వ తవ్వకం



రైతుల భూముల్లోంచి తవ్వుతున్న పైప్‌లైన్

నార్కట్‌పల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఎండలు మండిపోతున్నాయి..రోహిణి కార్తెలో కూడా ఇంతటి ఎండ లేదు...నార్కట్‌పల్లి అసలే వర్షాధారిత వ్యవసాయం జరిగే ప్రాంతం...ఆపై భూ గర్భ జలాలు అడుగంటాయి. నెల ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాల జాడ లేదు. వేసిన పత్తిపంట...నాటేసిన వరి నారుమళ్ల నీటి కోసం నింగి వైపు చూస్తున్నాయి. వర్షం కురిసేటట్టు లేదు...చేను తడిచేటట్టు లేదు. ఇక ఆ రైతుల ముందు 'ఉదయించి'న ఏకైక మార్గమల్లా బీ.వెల్లెంల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించుకోవడమొక్కటే. రిజర్వాయర్ ప్రధాన ఎడమ కాలువ ద్వారా నీటిని నార్కట్‌పల్లి చెర్వుకు అక్కడి నుంచి ఎం.ఎడవల్లి, ఏపీలింగోటం చెర్వులకు చేర్చాలి. కానీ ప్రధాన కాలువ నుంచి మైనర్ కాల్వ తవ్వి చెర్వులోకి నీరు తీసుకురావాలంటే మహేశ్, నరేశ్, శ్రీకాంత్ అనే రైతులకు చెందిన భూముల నుంచే తవ్వాలి. దీంతో ఇక్కడి అధికార పార్టీ నాయకులు ఆ రైతులను సంప్రదించారు. ఆ రైతులు కూడా పెద్ద మనసు చేసుకుని ఔదార్యం చూపారు. దీంతో చెర్వులోకి నీరు వచ్చేలా మైనర్ కాల్వ తవ్వకం పనులు శుక్రవారం బీ.వెల్లెంల ప్రాజెక్టు ఈఈ గంగం శ్రీనివా‌స్‌రెడ్డి సూచన మేరకు సమక్షంలో మొదలయ్యాయి. రైతుల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, పాశం శ్రీనివా‌స్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సామ నరేందర్‌రెడ్డి, గాలి నర్సింహ్మా, తుపాకుల వెంకన్న, ప్రాజెక్టు డీఈఈలు విఠల్, మారం శ్రీనివాస్, ఏఈ నవీన్‌కుమార్ ఉన్నారు.

కల్లు దుకాణాల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జానయ్యగౌడ్

కనగల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): కల్లు దుకాణాల ఎత్తివేత నిర్ణయాన్ని అధికారులు విరమించుకోవాలని తెలంగాణ కల్లు గీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తొర్పునూరి జానయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కల్తీ కల్లు తయారు చేసిన బాధ్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరో ఒక్కరు చేసిన తప్పుకు అందరికీ అంటగడుతూ అధికారులు కల్లు దుకాణాలన్నింటినీ ఎత్తివేసే చర్యలు చేపట్టడం సబబు కాదన్నారు. హైదరాబాద్ పరిధిలో సుమారు 500వరకు కల్లు దుకాణాలుండగా వాటి ద్వార వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. కల్లు దుకాణాలను రద్దు చేస్తే వారంతా ఉపాధి కోల్పోయి రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ప్రమాద వశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను వెంటనే మంజూరు చేయాలన్నారు.

అందరికీ చేనేత భరోసా ఇవ్వాలి

నల్లగొండ రూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జియో ట్యాగ్ కలిగిన అందరికీ చేనేత భరోసా ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలని కోరుతూ ఈనెల 22, 23, 24 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుటధర్నాలు నిర్వహించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత భరోసా పథకం ద్వారా జియో టాక్ వేసిన ప్రతి మగ్గానికి ఎలాంటి షరతులు లేకుండా చేనేత కార్మికుడికి, అనుబంధ వృత్తుల కార్మికులకు చేనేత భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అధికారులు వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. పవర్‌లూమ్ కార్మికులకు రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత కేంద్రాలలో సబ్సిడీతో నూలు డిపోలు ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు అందించాలని కోరారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేనేత, పవర్ లూమ్ కార్మికులందరూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించి ప్రభుత్వానికి కలెక్టర్ల ద్వారా వినతిపత్రాలు పంపాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంజి నాగరాజు, దండెంపల్లి సత్తయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్ పాల్గొన్నారు.

ఎల్లమ్మను దర్శించుకున్న ఏసీ భాస్కర్



అమ్మవారి ఆలయంలో ఏసీ భాస్కర్

కనగల్, జూలై 18. (ఆంధ్రజ్యోతి) మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని శుక్రవారం జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె.భాస్కర్ సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఏసీకి అర్చకులు వేద ఆశీర్వచనాలను, తీర్థప్రసాదాలను అందజేసారు. ఏసీ వెంట ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ సుమతి, ఆలయ సిబ్బంది తదితరులున్నారు.

పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఆ కళాశాల ఒక వ రం లాటింది. ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ అదృష్టంగా భావిస్తారు. విద్యా రంగంలోనే ఘన కీర్తిని చాటుతున్న నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల 70వ వసంతంలోకి అడుగిడుతోంది. 1956వ సంవత్సరంలో ప్రారంభమైన ఎన్జీ కళాశాల స్థాపక దినోత్సవాన్ని ఈ నెల 22వ తేదీన నిర్వహించేందుకు, ప్లాటినం వేడుకలను నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)



విద్యా రంగంలో ..

ఎన్జీ కళాశాల ఘన కీర్తి

- 183 దేశాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులు
- 27రకాల కోర్సులతో దినదిన ప్రవర్ధమానం
- తెలంగాణ టాప్ -3 స్థానంలో కళాశాల
- ఈ నెల 22న 70వ వసంతంలోకి అడుగిడుతున్న వేళ
- ప్లాటినం వేడుకలకు సర్వం సిద్ధం

ఎన్జీ కళాశాలలో డిగ్రీతో పాటు పీజీ కోర్సులు ఉన్నాయి. 27రకాల కోర్సులతో దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతోంది. ఆరు పీజీ కోర్సులతో కొనసాగుతోంది. బీఎస్సీ, బీఏ, బీకాంలతో పాటు బీసీఏ, బీబీఏ వంటి అదనపు కోర్సులు ఉండగా ఆయా విభాగాల్లో మొత్తం 1560 సీట్లు ఉన్నాయి. అదనంగా కోర్సుల్లో మరో 2500మంది వరకు విద్యను అభ్యసిస్తున్నారు. ఎన్జీ కళాశాలకు విశాలమైన క్రీడా మైదానంతో పాటు నూతన తరగతి గదులు, ఆధునాతనమైన ప్రయోగశాలలు, అతిపెద్ద గ్రంథాలయం వంటి సౌకర్యాల ఉన్నా యి. ఈ కళాశాలలో అనుభవజ్ఞులైన ఆధ్యాపకులతో బోధన చేయడంతో ఏటా విద్యార్థులు ఆయా కోర్సుల్లో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఆయా రంగాల్లో రాణించడానికి వేదికగా మారింది. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాలను కూడా నిర్వహిస్తూ విద్యార్థులను సమాజ సేవలో భాగస్వామ్యులను చేయడంలో ఆధ్యాపకుల పాత్ర ఎంతగానో ఉంది. గ్రంథాలయాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయడంతో పాటు సుమారు 60వేలకు పైగా పుస్తకాలను అందుబాటులో ఉంచారు. అకాడమిక్‌తో పాటు పీజీ ఎంట్రన్స్ పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు రీడింగ్ హాల్‌లో అందుబాటులో ఉన్నాయి.

1956వ సంవత్సరంలో ఎన్జీ కళాశాల స్థాపన

1956వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు చేతుల మీదుగా బీఏ కోర్సులో 90 మంది విద్యార్థులతో ప్రారంభమై 69 వసంతాలు పూర్తి చేసుకుని 70 వసంతంలోకి అడుగిడి ప్లాటినం వేడుకలకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం అన్ని గ్రూపులు, కోర్సు లు కలిపి నాలుగు వేల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసించడం విశేషం. ఎన్జీ కళాశాలలో గత 69సంవత్సరాల్లో చదివిన పూర్వ విద్యార్థులు అనేక మంది 183 దేశాలల్లో వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. అఖిల భారత సర్వీసులతో పాటు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా ఎంతో మంది రాణిస్తున్నారు. ప్ర స్తుతం ఉన్న పాత భవనం శిథిలావస్థకు చేరి కూలిపో యే దశలో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.36కోట్లు విడుదల చేయడంతో నూతన భవనాన్ని నిర్మించారు. అందులో తరగతుల నిర్వహణ కొనసాగుతోంది.

ప్రతిభ చాటిన విద్యార్థులకు బంగారు పతకాలు

నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 23 సంవత్సరాలుగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు ప్రదానం చేస్తున్నారు. కళాశాల పూర్వ ప్రధా న చార్యులు భాస్కర్‌రావు, విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి.లింగయ్య కలిసి ఈ సంవత్సరం సుమారు రూ.10.50లక్షలు కళాశాల కు అందజేయడంతో ఈ విద్యా సంవత్సరం కూడా బం గారు పతకాల కార్యక్రమాన్ని కళాశాల చేపట్టింది. ఈనెల 22న జరిగే ప్లాటినం వేడుకల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ ప్రదానం చేస్తున్నారు. ఇంకా ఎవరైనా ఔత్సాహికులు ఉంటే లక్ష 50వేలు కళాశాలలో డిపాజిట్ చేస్తే వారి పేరు మీద లేదా వారు సూచించిన వారి పేరు మీద ప్రతి ఏటా బంగారు పతకాలను అందజేస్తారు. ఈ మేరకు కళా శా ల తరఫున విరాళాలు అందజేయాలని కోరుతున్నారు.



1956 సంవత్సరం జూలై 22న ఆనాటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభమైన ఎన్జీ కళాశాల (ఫైల్)

ఎన్‌జీ కళాశాల ప్రతిష్టాత్మకమైనది



నేను ఎన్జీ కళాశాల పూర్వ విద్యార్థిని. ఇదే కళాశాలలో డిగ్రీ పూర్తి చేను. ఈ కళాశాలలోనే విద్యాబోధనం చేయడం నాకు ఆనందంగా ఉంది. ఈ కళాశాల ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేస్తున్నాం. ఎంతో మంది పూర్వ విద్యార్థులు అత్యున్నత రంగాలకు ఎదిగారు. ప్రస్తుతం అనేక మంది పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వారందరినీ చూస్తే ఎంతో గర్వంగా ఉంటుంది. కళాశాల ప్లాటినం వేడుకలను విజయవంతం చేయాలి.

- బి.నాగరాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ మైక్రోబయాలజీ, ఎన్జీ కళాశాల

ఎంతో మంది అత్యున్నత స్థానాల్లో ఉన్నారు



ఎన్జీ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు అత్యున్నత స్థానాలకు ఎదగడం ఎంతో గర్వకారణం. 69సంవత్సరాలు పూర్తి చేసుసుని 70వ వసంతంలోకి అడుగిడుతోంది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు అమెరికాలోని పోర్ట్‌లాండ్ యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్స్‌గా రాణిస్తున్నారు. అది ఎంతో సంతోషించదగ్గ విషయం. ఈకళాశాల తెలంగాణలోనే టాప్-3స్థానంలో ఉంది.

- టి.రవికుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కెమిస్ట్రీ, ఎన్జీ కళాశాల

183 దేశాల్లో రాణించడం సంతోషదాయకం



నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివిన అనేక మంది పూర్వ విద్యార్థులు 183 దేశాల్లో వివిధ రంగాలల్లో పనిచేయడం సంతోషాన్ని ఇస్తోంది. అఖిల భారత సర్వీసుతో పాటు వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. ఎన్జీ కళాశాల స్థాపన దినోత్సవాన్ని ఈ నెల 22న నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యా యి. స్థాపక దినోత్సవంలో బంగారు పతకాల ప్రదానోత్సవానికి ఎంజీయూ ఉపకులపతి అల్తాఫ్ ఖాజా హుస్సేన్ తో పాటు పలువురు హాజరవుతున్నారు. కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతం చేయాలి.

- డాక్టర్ సముద్రాల ఉపేందర్, ప్రిన్సిపాల్, ఎన్జీ కళాశాల

అమెరికా పోర్టులాండ్ యూనివర్సిటీలో పూర్వ విద్యార్థులు

అమెరికాలోని ఓరేగాన్ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద పోర్టులాండ్ యూనివర్సిటీలో ఎన్‌జీ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అనేక మంది పీహెచ్‌డీ రీసెర్చ్ స్కాలర్స్‌గా పనిచేస్తూ ఎన్జీ కళాశాల ప్రతిష్టను దేశ విదేశాల్లో నిలబెట్టారని చెప్పవచ్చు. పోర్టులాండ్ నగరంలో ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయం ఈ పోర్టులాండ్ స్టేట్ (పీఎస్‌వో) యూనివర్సిటీ ఇందులో ఎన్జీ కళాశాల పూర్వ విద్యార్థులు రాణిస్తున్నారు. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలంగాణ రాష్ట్రంలోనే టాప్ -3 స్థానంలో ఉంది. అడ్మీషన్ల పెరుగుదల విషయంతో పాటు విద్యార్థులు ఉన్నత స్థితికి చేరడం వల్ల కళాశాలకు మంచి స్థానం ఉందని చెప్పవచ్చు. ఈ కళాశాల స్థాపక దినోత్సవానికి ప్రముఖులతో పాటు పూర్వ విద్యార్థులు హాజరు కానున్నారు.

విద్యార్థుల్లో సైన్స్ దృక్పథం పెంపొందించాలి

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

బీబీనగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, వర్చువల్ రియాలిటీ వంటి సౌకర్యాలను కల్పించి విద్యార్థుల్లో సైన్స్ దృక్పథం పెంపొందించేలా కృషి చేయాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జీసీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నెలకొల్పిన ఇంటిగ్రేటెడ్ లైబ్రరీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పుట్టిన గడ్డ, చదువుకున్న పాఠశాలపై మమకారంతో ఇక్కడి విద్యార్థుల సౌకర్యార్థం స్థానిక ఎన్ఆర్ఐ పాఠశాలలో ఇంటిగ్రేటెడ్ లైబ్రరీని నెలకొల్పడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు ఇక్కడి సైన్స్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికతపై ఆలోచనలు పెరిగేలా ప్రేరేపించి, వారితో సైన్స్ ప్రయోగాలను చేయించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు కమిషన్ చైర్మన్ ఎదుట సైన్స్ ప్రయోగాలు చేయగా తన సెల్‌ఫోన్‌లో వీడియో తీసుకుని విద్యార్థులను అభినందించారు. ఆయన వెంట డీఈవో సత్యనారాయణ, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధులు గోనారెడ్డి, కీర్తిరెడ్డి, జీసీఎస్ఆర్ ట్రస్టు ప్రతినిధి అరుణ్‌కుమార్, హెచ్ఎం బాలారెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి బుడ్డోడి ప్రపంచ రికార్డు

- *4.20 నిమిషాల్లో ప్రపంచ దేశాలు, వాటి రాజధానుల పేర్లు*
- *బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న తారక్ నంద*

భువనగిరి టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణానికి చెందిన ఐదేళ్ల చిన్నారి చావా తారక్ నంద ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో రెండోసారి చోటు సాధించాడు. స్థానిక ఆర్‌కే ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ చావా రాజ్‌కుమార్, డాక్టర్ చావా అశ్లేష దంపతుల కుమారుడైన ఒకటో తరగతి చదువుతున్న తారక్ నంద మేలో వీడియో రికార్డింగ్ ఆధారంగా జరిగిన పోటీల్లో ప్రపంచ దేశాలు, వాటి రాజధానుల పేర్లను 4 నిమిషాల 20 సెకన్ల వ్యవధిలో చెప్పి ప్రపంచ రికార్డు సాధించాడు. ఇటీవలి వరకు యూరప్‌కు చెందిన ఐదేళ్ల బాలిక 5 నిమిషాలతో ఉన్న రికార్డులను తారక్ నంద ఛేదించాడు. ఈ మేరకు మూడు రోజుల క్రితం (ఈనెల 15వ తేదీన) ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకులు వివరాలను వెల్లడించారు. అయితే గతంలోనూ వంద దేశాల పేర్లు, వాటి రాజధానులను అనర్గళంగా చెప్పి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కాడు. ఈ మేరకు ప్రపంచ రికార్డు సృష్టించిన తారక్ నందను కలెక్టర్ ఎం.హనుమంతరావు, డీసీపీ అక్షాంశ్ యాదవ్ అభినందించారు.



చావా తారక్ నందను అభినందిస్తున్న కలెక్టర్ హనుమంతరావు, చిత్రంలో తారక్ తల్లిదండ్రులు డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ అశ్లేష

వైభవంగా సువర్ణ పుష్పార్చన, ఊంజల్ సేవోత్సవాలు



లక్ష్మీఅమ్మవారికి ఊంజల్ సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



స్వామి దర్శనానంతరం మాడ వీధిలో బెంగాల్ అధికారులు

యాదగిరిగుట్ట, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. సుదర్శన నారసింహ హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారికి అర్చకుల వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నిరాజనాల మధ్య ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల నుంచి రూ. 11,05,081 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. కాగా, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రభుత్వ ఆహార, పౌరసరఫరాల అధికారులు ప్రణబ్ బిస్వాస్ (ప్రత్యేక కార్యదర్శి), సుప్రతిమ్, సునయ్ కుమార్‌గోస్వామి, దేబమాల్య బసు స్వామివారిని దర్శించుకున్నారు. గర్భాలయంలోని స్వయంభువులకు ప్రత్యేక పూజలు చేశారు. యాదగిరికొండపై సుమారు (4 నుంచి 6 వరకు) 2 రెండు గంటల పాటు 58.8మిల్లీ మీటర్ల భారీ వర్షం కురిసింది.

సంప్రదాయబద్ధంగా లక్ష్మీనరసింహుని కల్యాణం

మఠంపల్లి : సూర్యాపేట జిల్లా మట్టపల్లి లక్ష్మీనృసింహుని క్షేత్రంలో శ్రీరాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నరసింహుడి నిత్యకల్యాణాన్ని వేదపండితులు శుక్రవారం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఉదయం హోమాధికాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారికి కుంకుమార్చన, విశేషపర్వాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని వృథా చేయొద్దు



నీటిని విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వానాకాలం సీజన్‌లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో అందుబాటులోకి వచ్చిన మూసీ సాగునీటిని వృథా చేయవద్దని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయకట్టు రైతులకు సూచించారు. మూసీ ప్రాజెక్టు కుడి ప్రధానకాల్వకు శుక్రవారం ఆయన వానాకాలం సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూమూసీ ప్రాజెక్టులో పూడిక తొలగింపుతో పాటు ప్రాజెక్టు అభివృద్ధికి అవసరమైన నిధులు సాధించేందుకు యత్నిస్తానని చెప్పారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ వెంకటరమణ, మూసీ డీఈ చంద్రశేఖర్‌రెడ్డి, నకిరేకల్ మార్కెట్ చైర్‌పర్సన్ మంజుల, తహసీల్దార్ రమాదేవి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఏఈ మధు, ఏఈ మమత, కె.శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు.

రెయిన్‌గేజ్‌ల నిర్వహణ ఇలాగేనా?

- *పిచ్చిమొక్కలు, చెట్లకొమ్మన మాటున..*
- *రక్షణగోడలు లేకపోతే ఎలా?*

భువనగిరి రూరల్, జూలై 18(ఆంధ్రజ్యోతి): పారదర్శకంగా వర్షాపాతాన్ని లెక్కించే రెయిన్ గేజ్‌ను భువనగిరి జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పిచ్చిమొక్కలు, చెట్టు కొమ్మల మాటున ఏర్పాటు చేయడంతో వర్షాపాత నమోదులో తారతమ్యాలు జరిగే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. భువనగిరి మండలం నందనం గ్రామ శివారులో ఎలాంటి రక్షణ లేకుం డా రేయిన్ గేజ్ మిషన్ ఏర్పాటు చేయడం, చిన్నారులు రెయిన్ గేజ్ మిషన్ స్తంభాన్ని అటు ఇటు కదిలిస్తుండడంతో వర్షపాత నమోదులో పారదర్శకత ఉండడం లేదు. భవనాలు, చెట్టు లేని విశాలమైన ఖాళీ ప్రదేశాల్లో లేదా ఎత్తైన భవనాల మీద రెయిన్ గేజ్‌లను ఏర్పాటు చేసి రక్షణగా దాని చుట్టూ ఇనుప కంచెను నిర్మించాల్సి ఉండగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని నందనం సబ్ స్టేషన్ ఆవరణలో రెయిన్ గేజ్ యంత్రాలను ఏర్పాటు చేశారు. అయితే రేయిన్ గేజ్ పక్కన పిచ్చి మొక్కలు వేపుగా పెరగడంతో పాటు కార్యాలయానికి వచ్చే ప్రజలు తెలిసీ తెలియక పరిసర ప్రాంతంలో మూత్ర విసర్జన చేస్తున్నారు. అదే విధంగా నందనం శివారులో బహిరంగ ప్రదేశంలో ఎలాంటి ప్రహరీ నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యంగా రెయిన్ గేజ్‌ను ఏర్పాటు చేయడం వల్ల పశువులు, కుక్కలు సంచరిస్తు రెయిన్ గేజ్ యంత్రాన్ని కదిలిస్తే వర్షాపాత నమోదులో కొంత మేర మార్పులు చేకూరే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటు న్నారు. రెయిన్ గేజ్ యంత్రాలు ఏర్పాటు చేసిన ప్రదేశంలో రక్షణగా ప్రహరీ ఏర్పాటు చేసి వర్షపాతం లెక్కించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై మండల సహాయ స్టార్టికల్ అధికారి బాలనర్సింహను వివరణ కోరగా తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని రెయిన్ గేజ్ పరిసరా ప్రాంతాల్లో పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు నందనం శివారులోని రెయిన్ గేజ్ ఏర్పాటు చేసిన స్థలంలో ప్రహరీ నిర్మాణం కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తానని పేర్కొన్నారు.



భువనగిరి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పిచ్చిమొక్కల మధ్య రెయిన్ గేజ్



నందనం శివారులో రక్షణగోడ లేకుండా ఏర్పాటు చేసిన రెయిన్ గేజ్

ప్రహరీ నిర్మించాలి



వర్షపాతాన్ని పారదర్శకంగా లెక్కించేందుకు జిల్లా ప్రణాళిక అధికారులు ఏర్పాటు చేసిన రెయిన్ గేజ్‌ల వద్ద ప్రహరీ నిర్మించాలి. ఎలాంటి రక్షణ లేకపోవడం, పిచ్చి మొక్కలు, చెట్టు కొమ్మలు అడ్డు ఉండడంతో వర్షం పడినప్పుడు వర్షపాత నమోదులో తారతమ్యం ఏర్పడుతోంది. అధికారులు స్పందించి రెయిన్ గేజ్ చుట్టూ ప్రహరీ నిర్మించాలి.

-కొండాపురం మనోజ్‌కుమార్, నందనం గ్రామం, భువనగిరి మండలం



ఎంపీడీవోగా యాకుబ్‌నాయక్ బాధ్యతల స్వీకరణ

నల్లగొండ రూరల్, జూలై 18(ఆంధ్రజ్యోతి): నల్లగొండ మండల ఎంపీడీవోగా భుక్యా యాకుబ్‌నాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై నల్లగొండకు వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది, మండల మాజీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

కులాంతర వివాహాలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

నల్లగొండరూరల్, జూలై 18(ఆంధ్రజ్యోతి): కులాంతర వివాహాలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున శుక్రవారం ఒక ప్రకటలో అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్‌రావుపేట గ్రామంలో నలుగురి మల్లేష్ పరువు హత్యకు గురైనట్లు తెలిపారు. కులాల పేరుతో జరుగుతున్న హత్యలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. కులం, మతం, ప్రాంతం అనే అడ్డంకులు ప్రేమ, వివాహాల్లో ఉండకూడదని అన్నారు.

నత్తనడకన రోడ్డు పనులు

- ఏడాదిగా కొనసాగుతున్న పనులు
- ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు



కంకర పోసిన రోడ్డులో లేస్తున్న దుమ్ము

తిప్పర్తి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేస్తున్న రోడ్డు పనులు నత్తనడకలా సాగుతున్నాయి. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. తిప్పర్తి మండల పరిధిలోని మామిడాల గ్రామం మీదుగా ఆగమోత్కూర్ వరకు 12.8 కిలో మీటర్ల సింగిల్ రోడ్డును డబుల్‌రోడ్డుగా మార్చేందుకుగాను రూ. 44 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం మే నెలలో పనులు కూడా ప్రారంభించారు. కానీ ఇప్పటి వరకు కంకర పోసే పనులు మాత్రమే కొనసాగుతున్నాయి. అదే విధంగా కంకర పోసిన తర్వాత పూర్తి స్థాయిలో రోడ్డు రోలర్‌తో తొక్కకపోవడంతో కంకర తేలిన రోడ్డుపై వెళ్తున్న ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాక రాళ్లు సరిగ్గా ఉండకపోవడంతో వాహనాలు వెళ్లినప్పుడు వాటి రాపిడికి రాళ్లు ఎగిరివచ్చి ప్రయాణికులకు తగులుతుండటంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అదే రోడ్డుపైన మామిడాల మీదుగా యాపలగూడెం, యల్లమ్మగూడెం, గోదోరిగూడెం, ఆరెగూడెం వంటి పలు గ్రామాల ప్రజలు ఈ రోడ్డుపై నిత్యం రాకపోకలు చేస్తుంటారు. ఈ క్రమంలో నిరంతరం వాహన రాకపోకల కారనంగా కంకరంతా రోడ్డు మధ్యలోకి చేరి ద్విచక్ర వాహనదారులు వెళ్తున్న క్రమంలో ఎక్కువ ప్రమాదాలకు గురవుతున్నారు.

దుమ్ములేస్తోంది

రోడ్డు పనులు చేస్తున్న సమయంలో కంకర, డస్ట్ పోసి రోలర్‌తో తొక్కిన తర్వాత తగినంతగా నీళ్లు చల్లినట్లయితే ప్రయాణికులకు, రోడ్డు పక్కన ఉన్న ఇళ్లకు కూడా ఎలాంటి దుమ్ము పడకుండా ఉంటుంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సమయానికి నీళ్లు చల్లకపోవడంతో రోడ్డుపై లేసిన దుమ్ము కారణంగా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి



మా గ్రామానికి వెళ్లే రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి. వ్యక్తిగత పనుల నిమిత్తం పట్టణ ప్రాంతాలకు వెళ్లి రాత్రిసమయంలో ఇంటికి చేరుకోవాలంటే కంకర రోడ్డులో వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉంది. అధికారులు కలుగజేసుకొని రోడ్డు పనులు వేగవంతం చేయించాలి.

\- సోమయ్య, మామిడాల గ్రామస్థుడు

ప్రయాణికులకు లేకుండా చర్యలు

ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటాం.రోడ్డు పనులు నడుస్తున్నందున ప్రయాణికులకు అసౌకర్యంగా కలుగుతుంది. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయిస్తాం.

\- గౌస్, ఆర్అండ్‌బీ ఏఈ

ద్విచక్ర వాహనంపై ఒక్కరే ప్రయాణం



రోడ్డుపైన అధికంగా దిబ్బలు దిబ్బలుగా కంకర ఉండటంతో ద్విచక్రవాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనంపై ఒక్కరు ప్రయాణం చేయడమే కష్టంగా మారింది. అత్యవసరమై ఒకరికి మించి ప్రయాణిస్తే రోడ్డు మధ్యలో ఎక్కడో ఓ చోట కిందపడిపోవాల్సిన పరిస్థితి. ఇదే రోడ్డుపై నిత్యం సుమారుగా కొన్ని వందల వాహనాలు రాకపోకలు కొనసాగుతున్నందున రోడ్డు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రైల్వేక్వార్టర్స్ వద్ద అసాంఘిక కార్యకలాపాలు



శిథిలావస్థకు చేరి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన రైల్వే క్వార్టర్స్

నార్కట్‌పల్లి, జూలై 18(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి-మునుగోడు రహదారిలో రాశీ ఫ్యాక్టరీస్ పక్కనే ఉన్న రైల్వే క్వార్టర్స్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. రైల్వేలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది కోసం కొన్నేళ్ల క్రితం ఇక్కడ క్వార్టర్స్ కట్టారు. వాటి కాల పరిమితి తీరిపోవడం, నిర్వహణ లోపంతో భవనాలు క్రమంగా శిథిలావస్థకు చేరాయి. దీంతో ఉద్యోగులెవరూ ఈ క్వార్టర్స్ లో నివసించకపోవడంతో 15 సంవత్సరాలుగా ఇవి నిరుపయోగంగా మారా యి. ఫలితంగా ఈ క్వార్టర్స్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మందుబాబులు వచ్చి మందు తాగుతున్నారు. కొందరు రైల్వేసిబ్బంది మందుబాబులను హెచ్చరించినా వినడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. తమ అసాంఘిక కార్యకలాపాల కోసం క్వార్టర్స్‌ను అడ్డాగా మార్చుకుంటున్నారు. తాగిన మందు, బీరు ఖాళీ సీసాలను పరిసరాల్లోనే పడేస్తున్నారు. మరికొందరు ఆకతాయిలు తాగిన మైకంలో పక్కనే రైల్వే ట్రాక్ ఎక్కుతున్నారని, మందు సీసాలను ట్రాక్‌లపై పడేస్తున్నారని రైల్వే గ్యాంగ్‌మన్ సిబ్బంది చెబుతున్నారు.

టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని అందజేస్తున్న శేఖర్‌రెడ్డి

నార్కట్‌పల్లి, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు, పదోన్నతులను చేపట్టాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవ్‌ల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని, ఓపీఎస్‌లో పింఛన్లు ఉన్న వారికి కూడా పీఆర్‌సీ, డీఏలను రద్దు చేసే బిల్లును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నర్ర రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, నాయకులు నరేష్, విజయ్‌పాల్, ఎనమళ్ల ధర్మయ్య, ప్రతాప్‌రెడ్డి, ఎలేందర్, నరేష్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ యాత్ర జయప్రదం చేయాలి

మునుగోడు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, రుణ యాప్‌లను నియంత్రించి, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న నకిరేకల్ నుంచి ఆగస్టు 2 వ తేదీ వరకు సైకిల్ యాత్ర నిర్వహించనున్నట్లు (డీవైఎఫ్ఐ) జిల్లా సహాయ కార్యదర్శులు కట్ట లింగస్వామి, మిర్యాల భరత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సైకిల్‌యాత్ర పోస్టర్లను అవిష్కరించి మాట్లాడారు .కార్యక్రమంలో బొడ్డుపల్లి నరేష్, మండల ఉపాధ్యక్షుడు యాట శ్రీకాంత్, సభ్యులు రవి, కర్నాటి స్వామి, ప్రభాస్, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు సమస్యలను అధిగమించాలి

నల్లగొండ టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా అధిగమించాలని ఏఆర్ ఫార్మా మేనేజిం గ్ డైరెక్టర్ రవి శేషు అన్నారు. పట్టణంలోని చర్లపల్లిలో గల నలంద కాలేజ్ ఆ ఫ్ ఫార్మసీ విద్యార్థులు శుక్రవారం బీఫార్మసీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఆత్మీ య వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవి శేషు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేశారు. భవిష్యత్తు జీవిత సవాళ్లకు అధిగమించే విధంగా విద్యార్థులను ప్రేరేపించారు. వీడ్కోలు పార్టీని నిర్వహించినందుకు మూడవ సంవత్సరం విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కా ర్యక్రమంలో నలంద కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ కె.ఎస్.వీరావు, ఏవో కృష్ణారెడ్డి, హెచ్‌వోడీ డాక్టర్ పి. పోల్‌రెడ్డి, లెక్చరర్స్ చందు వంశీ, షేక్ షబ్బీర్, షేక్ ఇర్ఫాన్, షఫత్ హలీ, కల్యాణ్ పాల్గొన్నారు.

క్రీడలపై యువత ఆసక్తి చూపాలి

నకిరేకల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): క్రీడలపై యువత ఆసక్తి చూపాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు మాజీ మంత్రి కేటీఆర్, సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం నకిరేకల్ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదీశ్‌రెడ్డి జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నార్కట్‌పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, నూక సైదులు పాల్గొన్నారు.

శ్రావణబోనాల నూతన కమిటీ

కనగల్, జూలై 18(ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం తొలి బోనాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద ఈ నెల 27వ తేదీన రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బోనాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శ్రావణమాసం తొలి బోనాల వేడుకకు నూతన కమిటీని సంఘం నాయకులు ఆమంచి రాజలింగం, ఏడుకొండల వెంకటేశం పర్యవేక్షణలో ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా సత్యవతి, కోకన్వీనర్లుగా బిక్షపతి, వెంకటేశ్వర్లు సభ్యులను ఎన్నుకున్నారు.

కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

నల్లగొండరూరల్, జూలై 18(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం మూడు నెలల వేతనాన్ని మంజూరు చేస్తే రెండు నెలలు మాత్రమే ఇస్తూ, సెలవుల పేరుతో కోత పెడుతూ కార్మికులను వేధిస్తున్నారని ఆరోపించారు. వెంటనే వారికి వేతనాలు ఇవ్వాలని కోరారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

చిట్యాలరూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఇంటింటికి మొక్కలను నాటి సంరక్షించాలని ఉరుమడ్ల పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ అన్నారు. ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. ఇంటింటికి ఆరు మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. మొక్కలు పెంచడం వల్ల వ ర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు.

పల్లెల్లో మొదలైన 'స్థానిక' సందడి

(5వ పేజీ తరువాయి)

అంటూ ప్రభుత్వం సంకేతాలు ఇస్తుండగా, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగం సిబ్బందిని ఆదేశించింది. పార్టీల గుర్తుతో ఎన్నికలకు సంబంధం ఉండడంతో అన్ని పార్టీలు సవాల్‌గా తీసుకుంటున్నాయి. సర్పంచ్ ఎన్నికలకు పార్టీల గుర్తు ఉండదు. అయినా అన్ని పార్టీలు సవాల్‌గా తీసుకుంటున్నాయి. తమ శ్రేణులను సన్నద్ధం చేస్తున్నాయి. ఆశావాహులు తమ అనుచరులతో ఎన్నికలపై తరచూ చర్చిస్తున్నారు. గ్రామాల్లో తమ ఉనికిని చాటుకునేందుకు ప్రజాసేవలో తరిస్తున్నారు. ఎవరికి ఏ అవసరమొచ్చినా నేనున్నానంటూ హామీ ఇస్తున్నారు.

37 గ్రామ పంచాయతీలు, 15 ఎంపీటీసీలు

పీఏపల్లి, గుడిపల్లి మండలాల్లో 37 గ్రామపంచాయతీలు, 15 ఎంపీటీసీలున్నాయి. 40,244 ఓటర్లు ఉన్నారు. వారిలో 20,115 మంది పురుషులు, 20,129 మంది మహిళలున్నారు.

ఆశావహుల ఆత్రుత

స్థానిక సంస్థల ఎన్నికలకోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడెప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తుందా? అని ఎదురు చూస్తున్నారు. పంచాయతీల పాలన ముగిసి ఏడాదిన్నర గడిచినా, నాటినుంచి గ్రామాల్లో పోటీదారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజలకు చేరువ కావడానికి శుభ, అశుభ కార్యక్రమాల్లో పాల్గొంటూ హడావుడి చేస్తున్నారు. అధికంగా డబ్బులు ఖర్చు పెడుతున్నారు. ఎంత తొందరగా ఎన్నికలు నిర్వహిస్తే అంత వేగంతో రాజకీయ భవిష్యత్‌ను తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.

డిమాండ్‌కు తగిన నైపుణ్యాలు అలవర్చుకోవాలి

● ఎన్‌జీ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఉపేందర్

నల్లగొండ టౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): మార్కెట్ డిమాండుకు తగినట్లుగా నైపుణ్యాలను అలవర్చుకోవాలని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. శుక్రవారం వాణిజ్యశాస్త్ర విభాగం, మేనేజ్‌మెంట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క ళాశాలలోని అన్ని సౌకర్యాలను ఉపయోగించుకొని పోటీ ప్రపంచానికి దీటుగా తయారుకావాలని అన్నారు. కళాశాలలో జరిగే అన్ని కార్యక్రమాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని అన్నారు. క్రమశిక్షణ, నాణ్యమైన విద్య విద్యార్థులకు చాలా ప్రమాదమని తెలిపారు. ప్రతిభ ఉంటేనే ఉద్యోగాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్యశాస్త్ర విభాగం అధ్యక్షుడు డాక్టర్ జె. నాగరాజు, పరీక్షల నియంత్రణాధికారి బత్తిని నాగరాజు, తెలుగుశాఖ అధ్యక్షుడు డాక్టర్ వెల్దండి శ్రీధర్, అధ్యాపకులు ఎస్. వాసుదేవ్, ఎం. సావిత్రి, ఎంశ్వేత, శంకర్, జానారెడ్డి, వాహిద్‌బాబ, నరేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు : ఎమ్మెల్యే వీరేశం



నకిరేకల్‌లో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం, ఆర్డీవో అశోక్‌రెడ్డి

నకిరేకల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం రేషన్‌కార్డుల పంపిణీ, వన మహోత్సవం, సాయిబాబా ఆలయం మందిరంలో ఇందిరా మహిళాశక్తి సంబురాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోకి లకు సరైన న్యాయం చేస్తున్నారన్నారు. నకిరేకల్ మండలంలో 1294 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని, లబ్ధిదారులందరికీ అందజేస్తున్నామన్నారు. కార్డులు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం దశల వారీగా రేషన్‌కార్డులను మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. వేర్వేరుగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో నల్లగొండ ఆర్‌డీవో యానాల అశోక్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజితాశ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులోతు వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వంసిద్ధం

(5వ పేజీ తరువాయి)



శ్రీనివాసరావు

వెల్లడిస్తున్నారు. ఎన్నికల కోసం మొత్తం 11,550మంది అధికారులు, ఉద్యోగులు అవసరం ఉండగా ప్రస్తుతం 9,588మందిని గుర్తించారు. బ్యాలెట్ బాక్సుల విషయానికి వస్తే 2,406 అవసరం ఉండగా, అందుబాటులో 5,876 బ్యాలెట్ బాక్సులు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ జడ్పీ సీఈవో బి.శ్రీనివాసరావుతో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు..

ఆంధ్రజ్యోతి: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఏ విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు?

జడ్పీ సీఈవో: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేస్తున్నాం. షెడ్యూల్, నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఎన్నికల ప్రక్రియ మొదలు పెడతాం. ఇప్పటికే అధికారులు ఉద్యోగులతో సమీక్ష సమావేశాలను నిర్వహించాం. కలెక్టర్ త్రిపాఠి ఇప్పటికే సమావేశాలను నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాలకనుగుణంగా ఎన్నికల నిర్వహణను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి: ఎన్ని విడతల్లో పోలింగ్‌ను నిర్వహిస్తారు?

జడ్పీ సీఈవో: జిల్లాలో 33 మండలాలు, 353 ఎంపీటీసీ స్థానాలున్నాయి. ఎంపీటీసీ స్థానాలు అధికంగా ఉన్నందున రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించాం. ఈ విషయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను కూడా పంపించాం. ప్రభుత్వ ఆదేశాలు, ఎన్నికల సంఘం నిర్ణయాలకు అనుగుణంగా ఎన్నికలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఎన్నికల సిబ్బంది నియామకం పూర్తి చేశారా?

జడ్పీ సీఈవో: జడ్పీ సీఈవో: జడ్పీటీసీల ఎన్నికకు సంబంధించి ప్రతీ మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను ఆర్వోగా నియమించాం. ఇందుకు సంబంధించి జాబితా సిద్ధమైంది. 3 నుంచి 4 ఎంపీటీసీ స్థానాలకు ఎంపీటీసీ ఎన్నికల కోసం ఒక్కో ఆర్వోను నియమిస్తాం. జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది మొత్తం 11,550 మంది అవసరం ఉంది. ఇందుకు ఇప్పటికే 9,588 మందితో జాబితాను తయారు చేశాం.

ఆంధ్రజ్యోతి:ఆర్వోలకు సంబంధించి ఎలాంటి బాధ్యతలు ఉంటాయి?

జడ్పీ సీఈవో: ఎంపీటీసీ ఎన్నికలతో పాటు జడ్పీటీసీ ఎన్నికలకు నియమితులైన ఆర్వోలకు పూర్తిస్థాయిలో ఎన్నికల బాధ్యత ఉంటుంది. షెడ్యూల్ వెలువడిన తర్వాత నోటిఫికేషన్ అనంతరం నామినేషన్లు మొదలుకొని ఎన్నికల నిర్వహణ, బ్యాలెట్ పత్రాల లెక్కింపు బాధ్యత, గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందించే వరకు ఆర్వోలకే బాధ్యత ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: బ్యాలెట్ పత్రాల ముద్రణకు ఏర్పాట్లు చేస్తున్నారా?

జడ్పీ సీఈవో: నామినేషన్ల పక్రియ ముగిసి ఉపసంహరణ తరువాత బ్యాలెట్ పత్రాల ముద్రణ చేస్తాం. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయిలోనే టెండర్లను ఆహ్వానిస్తాం. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాల ముద్రణ చేపడతాం.

ఆంధ్రజ్యోతి: కొత్త ఓటర్లకు ఓటు వేసే అవకాశం ఇస్తారా?

జడ్పీ సీఈవో: ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా కొత్తగా ఓటర్లు నమోదైన వారికి కూడా అవకాశం కల్పిస్తాం. ఎన్నికలు షెడ్యూల్ వచ్చే నాటికి కొత్త ఓట్లు నమోదైతే ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తారు. జిల్లాలో ప్రస్తుతం 10,78,335మంది ఓటర్లు ఉన్నారు. వీరందరూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అవకాశం ఉంటుంది.

ఘనంగా మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లగొండ, జూలై 18(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాయకులు చీర పంకజ్ యాదవ్, మందడి సైదిరెడ్డి, బోనగిరి దేవేందర్, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, సింగం రాంమోహన్, బక్క పిచ్చయ్య, కొండూరు సత్యనారాయణ, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మారగోని గణేష్, జమాల్ ఖాద్రీ, బొమ్మరబోయిన నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మాజీఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి

శాకంబరీ దేవిగా అమ్మవారు



నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్‌లో పూజలు చేస్తున్న మహిళలు

నల్లగొండ కల్చరల్, జూలై 18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బీట్ మార్కెట్‌లో గల రామకోటి స్తూప దేవాలయంలో ఉమా మహేశ్వరి అమ్మవారిని శాకంబరి దేవి అలంకరించారు. ఆషాడమాసం శాకాంబరి ఉత్సవం సందర్భంగా భక్తి శ్రద్ధలతో పూజించారు. హరికృష్ణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించి పూజించారు. అనంతరం సామూహికంగా కుంకుమార్చనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు రేపాల భద్రాద్రి రాములు, కార్యదర్శి వెంకన్న, శ్రీనివాస్, బండారు వెంకటేశ్వర్లు, విశ్వప్రసాద్, రాజేశ్వర్‌రావు, నెహ్రూ, పరమేష్, నరసింహ, రాజేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

చిట్యాలరూరల్: మండలంలోని నేరడ గ్రామంలో గల మహమ్మాయి శాంభవీదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా సత్యనారాయణ



సత్యనారాయణ

శాలిగౌరారం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు నక్క రాంబనేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సుంకరి రాములు, కోశాధికారి సలిబిండ్ల మరియమ్మ, ఉపాధ్యక్షులు పులిగిళ్ల లక్ష్మయ్య, కార్యదర్శులు కుశనపల్లి బిక్షం, గిరిగాని శంభయ్య, సంకటి మల్లేష్, కార్యనిర్వహక కార్యదర్శులుగా ఓగోటి రాములు, బీరం నరేందర్‌రెడ్డి, ఎండీ హరీఫ్ ఎన్నికయ్యారు.

ఎండుతున్న పత్తి పంటలకు జీవం

● మండలంలో 7 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు




నాంపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిలిచిన వర్షం నీరు

మర్రిగూడ, జూలై 18(ఆంధ్రజ్యోతి): ఎదిగిన పత్తి పంటలకు నీరులేక ఎండిపోయే తరుణంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పత్తి పంటలకు జీవం పోసినట్లయింది. మండలంలో పత్తి పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. రోహిణి కార్తెలోనే వర్షాలు పడ్డాయి. ఇదే అదునుగా భావించిన రైతన్నలు పత్తి విత్తనాలు వేశారు. మొదట్లో వర్షాలు కురిసినా సరైన సమయానికి వర్షాలు పడకపోవడం వల్ల పత్తి పంట ఎండేస్థితికి చేరుకుంది. దీంతో పంటలపై ఆశలు వదులుకొని రైతులు వారు నిరాశకు నిస్పృహలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వరుణదేవుడు కరుణించి గురువారం రాత్రి భారీ వర్షం పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 7 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. నాంపల్లి, మర్రిగూడ మండలంలో భారీ వర్షం కురిసింది. మర్రిగూడలో 7 సెంటీమీటర్లు, నాపంల్లిలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నాంపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట వర్షం నీరు నిలవడం వల్ల అధికారులు కార్యాలయం పనుల నిమిత్తం వచ్చిన వారు పలు ఇబ్బందులు పడ్డారు.

ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్సీ ఎంప్లాయిస్

అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా శంకర్



నూతన కార్యవర్గానికి నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నల్లగొండటౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం.శంకర్ ఎన్నికయ్యారు. పట్టణంలోని టీఎస్‌జీవోఎస్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఎం. శంకర్, కార్యదర్శిగా బి.కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఎన్. సైదులు, స్వామి, కోశాధికారిగా శాంతయ్య, అసోసియేట్ అధ్యక్షుడు రాకేష్, జాయింట్ సెక్రటరీ సీతా, సభ్యులుగా సురేంద్ర బెనర్జీ, రామకృష్ణ, రజిత, వసంత, పావని, కరుణాకర్, పెద్దులును నియమితులయ్యారు. కాగా ఈ ఎన్నికలకు సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు అరుణ్ కుమార్, జనరల్ సెక్రటరీ మల్లయ్యలు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.


ఏపీలింగోటం మాజీ సర్పంచ్ మృతి

నార్కట్‌పల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని ఏపీలింగోటం గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన దాసరి చంద్రయ్య (63) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. చంద్రయ్య మృతదేహంపై మాజీ ఎమ్మెల్యే లింగయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రయ్య మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు నూకల శంకర్, పోరెడ్డి నర్సింహారెడ్డి, బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, వెంకటయ్య, పెద్దులు, శంకర్, హరీశ్ సంతాపం తెలిపారు.

ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 36.5
కనిష్ఠం 22.4

ANDHRAJYOTHY



నల్లగొండ

5

శనివారం 19 జూలై 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	563.10 (239.6552)	67,183	1800
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.40 (3.54)	236.57	139.84
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	151.934 (17.2013)	నిల్	4,000

చికెన్ ధరలు | లైవ్ : రూ.128 | డ్రెస్ : రూ.191 | స్కిన్‌లెస్ : రూ.215



ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు
సర్వం సిద్ధం

ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు అధి కార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఆర్వోల నియామకం పూర్తయింది.
- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

- రెండు విడతలుగా ఎంపీటీసీ ఎన్నికలు
- ఇప్పటికే ఆర్వోల నియామకం పూర్తి
- షెడ్యూల్, నోటిఫికేషన్ రాగానే ప్రక్రియ షురూ

ఈ సంవత్సరం ఫిబ్రవరిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయని భావించడంతోపాటు అందుకు తగిన విధంగా అప్పటికే ప్రభుత్వం ఎన్నికల సామగ్రిని జిల్లాకు చేరవేసింది. ఇందులో ప్రధానంగా నామినేషన్ల ఫాంతోపాటు ఇతర మెటీరియల్ కూడా ఉంది. ఇప్పటికే చేరిన మెటీరియల్ భద్రంగా ఉన్న నేపథ్యంలో ఇతర సామగ్రి కొనుగోలుకు జిల్లాస్థాయిలో టెండర్లను నిర్వహిస్తారు. షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడిన అనంతరం నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు బ్యాలెట్ ముద్రణ ఉంటుంది. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతోపాటు జిల్లా పరిషత్ అధికారులు ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా అధికారులు పలుమార్లు సమీక్షలు చేపట్టారు.

రాష్ట్రంలోని అత్యధికంగా మండలాలు

రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అత్యధిక మండలాలు కలిగి ఉంది. మొత్తం 33 మండలాలకు జడ్పీటీసీలు, 33 ఎంపీపీలు, 353 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఎంపీటీసీ స్థానాలు అధికంగా ఉన్న నేపథ్యంలో రెండు విడతల్లో ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహించనున్నారు. ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం వెలువడుతుందనే దానిపై సర్వత్రా నెలకొంది. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల ఓటర్లకు సంబంధించి మొత్తం 10,78,335 మంది ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 5,33, 593మంది ఓటర్లుండగా, మహిళా ఓటర్లు 5,44,687 మంది ఉండగా ఇతర ఓటర్లు 55మంది ఉన్నారు. పోలింగ్‌స్టేషన్లను మొత్తం 1,925 ఏర్పాటు చేయనున్నారు. 400 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ స్టేషన్లు 150 ఉండగా, 401 నుంచి 500ఓటర్లు పోలింగ్ స్టేషన్లు 424 ఉన్నాయి. అదేవిధంగా 501 నుంచి 750మంది ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్ల సంఖ్య 1351 వరకు ఉన్నట్లు అధికారులు..

- మిగతా 8వ పేజీలో...



పల్లెల్లో మొదలైన
స్థానిక సందడి

- రిజర్వేషన్ల కోసం ఎదురుచూపులు
- బీసీలకు పెరగనున్న ప్రాతినిధ్యం
- పోటీకి సై అంటున్న ఆశావహులు

స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు నెలాఖరులోగా ఖరారు చేయాలని కోర్టు ఆదేశించడంతో ప్రభుత్వం ఆ దిశగా కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఎంపీటీసీలు, జడ్పీటీసీలను గుర్తించింది. తొలుత పరిషత్ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అంతా భావిస్తున్నారు.
- (ఆంధ్రజ్యోతి-నిడమనూరు, పెద్దఅడిశర్లపల్లి)


గ్రామాల్లో స్థానిక ఎన్నికల కోలాహలం కూడా మొదలైంది. దీంతో ఆశావహులు సైతం పోటీకి సై అంటూ రిజర్వేషన్ల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. పల్లెల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్ల గురించే చర్చించుకుంటున్నారు. 42 శాతం రిజర్వేషన్ల కారణంగా బీసీలకు ఈసారి మరింతగా ప్రాతినిధ్యం పెరగనుంది. నిడమనూరు మండలంలో 29 గ్రామపంచాయతీలు, 13ఎంపీటీసీ స్థానాలున్నాయి. ఇందుకు గాను 65పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. మండలంలో మొత్తం 36,318 మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు 17,635 మంది కాగా మహిళలు 18,682 మంది ఉన్నారు. పురుషుల కంటే 1,047ఓట్లు మహిళలవి అధికంగా ఉన్నాయి. గతఎన్నికల్లో మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు జనరల్‌కు ఏడు, బీసీలకు మూడు, ఎస్సీలకు మూడు కేటాయించారు. ఊట్కూరు, వల్లభాపురం, మారుపాక సీట్లు బీసీలకు రిజర్వు చేయడం జరిగింది. ఈసారి ఐదు అంటే మరో రెండు ఎంపీటీసీ స్థానాలు అదనంగా బీసీలకు కేటాయించే అవకాశం ఉంది. అదేవిధంగా మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా బీసీలకు ఎనిమిది, ఎస్సీలకు ఆరు, ఎస్టీలకు ఒకటి, జనరల్ అభ్యర్థులకు 14పంచాయతీలు కేటాయించారు. బీసీలకు బంటువారిగూడెం, సోమారిగూడెం, ముకుందాపురం, వడ్డెరగూడెం, నందికొండవారిగూడెం, రాజన్నగూడెం, వెంకటాపురం, ఎర్రగూడెం ఎనిమిది పంచాయతీలు రిజర్వ్ చేశారు. ఈసారి అదనంగా మరో నాలుగు పంచాయతీలు బీసీలకు కేటాయించనున్నారు. రిజర్వేషన్లపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

పంచాయతీ పోరుకు సన్నాహాలు

పెద్దఅడిశర్లపల్లి: పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఇదిగో.. అదిగో..

- మిగతా 8వ పేజీలో...

ఎన్నికల నిర్వహణకు సిద్ధం



స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. మండలంలో ఓటరు జాబితాను సిద్ధం చేయడంతో పాటు పోలింగ్ బూత్‌లను కూడా గుర్తించాం. మొదట పంచాయతీ ఎన్నికలు జరుగుతాయా, పరిషత్ ఎన్నికలు జరుగుతాయా అనేది ప్రభుత్వ నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది.
- గుర్రం వెంకటేశం, ఎంపీడీవో, నిడమనూరు

పదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టైనా కట్టారా?



నాగార్జునసాగర్‌లో కృష్ణమ్మ పరవళ్లను తిలకిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- మేము వచ్చాకే వినియోగంలోకి 'సీతారామ'
- 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్/నాగార్జునసాగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): "పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ఒక్క ప్రాజెక్టునైనా నిర్మించారా? రూ.8,500కోట్లు ఖర్చు పెట్టి మొదలుపెట్టిన సీతారామ ప్రాజెక్టు ఎందుకూ పనికి రాకుండా చేశారు. మేము అధికారంలోకి రాగానే రూ.100 కోట్లు వెచ్చించి రాజీవ్ లింకు కెనాల్ ద్వారా గోదావరి నీటిని కృష్ణ కాలువలకు అనుసంధానం చేశాం"అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నాగార్జున జలవిద్యుత్ కేంద్రంలో మరమ్మతులు చేస్తున్న మొదటి టర్బైన్‌తోపాటు మిగిలిన ఏడు టర్బైన్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక విజయవిహార్ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఒక రోజు 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చిందని, గత ఏడాదితో పోలిస్తే 2000 మెగావాట్ల మేర అధికంగా డిమాండ్ ఉన్నప్పటికీ.. రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు సరఫరా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నాగార్జున సాగర్ జలవిద్యుదుత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర విద్యుత్తు సంస్థల అంచనా మేరకు 2030 నాటికి తెలంగాణకు 25 వేల మెగావాట్ల విద్యుత్తు అవసరమని, ఏటా 9.96 శాతం మేర డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. ఇక, 2034-35 నాటికి రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ 33,773 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 2030నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. కృష్ణాపై జూరాల నుంచి పులిచింతల వరకు, గోదావరిపై ఎస్సారెస్పీ మొదలుకుని ఇందిరాసాగర్ వరకు ఉన్న ప్రాజెక్టుల్లో రివర్స్ పంపింగ్ ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సౌరవిద్యుత్తును బ్యాటరీల్లో నిల్వ చేసి, అవసరమైనప్పుడు వాడుకునేలా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ వైపు దృష్టి సారించామన్నారు. సాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో మొదటి టర్బైన్ మరమ్మతు పనులు ఆలస్యం కావడంతో వచ్చిన నష్టాన్ని సదరు కాంట్రాక్టర్ నుంచి వసూలు చేయాలని జెన్‌కో సీఈని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జెన్‌కో సీఎండీ హరీష్ ఆయా ప్రాజెక్టుల వివరాలను డిప్యూటీ సీఎంనకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్‌కలెక్టర్ నారాయణఅమిత్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, నేనావత్ బాలునాయక్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, సీఈ నారాయణ, ఏఈలు వెంకటరమణ, ఎస్ఈ రఘురాం, జెన్‌కో సీఈ మంగేష్‌కుమార్, ఉపేందర్ పాల్గొన్నారు.

బుద్ధవనం సందర్శనకు మళ్లీ వస్తా

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం సందర్శనకు మళ్లీ వస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఆయన సాగర్ పైలాన్ కాలనీలో జలవిద్యుత్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం సాయంత్రం తిరుగు ప్రయాణంలో బుద్ధవనం ప్రాజెక్టుకు సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనంలో మహాస్తూపంలో ధ్యానం చేశారు. బుద్ధ జ్యోతిని వెలిగించారు. సమావేశ మందిరంలో బుద్ధవనం డాక్యుమెంటరీని తిలకించారు.

'భూభారతి' రైతులకు వరం

- రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్



రైతువేదికలో మాట్లాడుతున్న భూమి సునీల్

కేతేపల్లి, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ధరణి స్థానంలో అమలులోకి తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతులకు వరంలాంటిదని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సాగు న్యాయయాత్ర శుక్రవారం కేతేపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులు, రైతు ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరణి కారణంగా గత ప్రభుత్వం రైతులను కోర్టు మెట్లు ఎక్కించిందన్నారు. లోపభూయిష్టమైన ధరణి స్థానంలో భూసమస్యలన్నీ రెవెన్యూ యంత్రాంగం పరిష్కరించేలా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతులు తమకున్న ఎలాంటి భూసమస్యకైనా భూభారతిలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. న్యాయపరమైన సలహాలు ఇచ్చేవారు లేక రైతులు అనేక రకాలుగా అన్యాయానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భూసమస్యలు, విత్తన చట్టం, సాగునీరు, పంట రుణాలు, పంటల బీమా, మార్కెట్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చట్టాలు ఉన్నా వారికి అవగాహన లేదన్నారు. రైతులకు ఆయా చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సాగు న్యాయయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు సునీల్ తెలిపారు. కార్యక్రమంలో భూదాన్ బోర్డు మాజీ ఛైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ ఓఎస్‌డీ హరివెంకటప్రసాద్, ఏవో బి.పురుషోత్తం, ఆర్ఐ వెంకన్న, ఏఈవోలు బాలరాజు, నాగరాజు, వీరేశం, రైతులు పాల్గొన్నారు.

నారుమడులను రక్షించాలి



వరదకాల్వలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు

మాడ్గులపల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): వరదకాల్వకు నీటిని వదిలి నారుమడులు ఎండిపోకుండా రక్షించాలని రైతుసంఘం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని వరదకాల్వ వద్ద శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో సరిపడా నీరు ఉన్నందున వరదకాల్వ ద్వారా మోటార్ల సహాయంతో నీటిని విడుదల చేయాలని కోరారు. వరదకాల్వ కింద ఇప్పటికే రైతులు నార్లు పోసుకున్నారని, నీరందకపోవడంతో ఎండిపోయే దశలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వరదకాల్వ ద్వారా నీటిని విడుదల చేసి కాల్వ కింద ఉన్న చెరువులు, కుంటలను నింపాలని కోరారు. అంతేకాక వరదకాల్వలో మొలిచిన పిచ్చి మొక్కలను తొలగించి నీరు చివరి భూములకు సజావుగా నీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పుల్లెంల శ్రీకర్, లింగయ్య, రవి, శ్రీరాములు, కొండయ్య, ఎల్లయ్య, సైదిరెడ్డి, జానయ్య, కట్టా వెంకట్‌రెడ్డి, ఊర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్



సమావేశంలో మాట్లాడుతున్న దీపక్ జాన్

నల్లగొండటౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): క్రైస్తవ మైనార్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్ అన్నారు. జిల్లా కేంద్రంలో పలు చర్చీలను శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం దేవరకొండ రోడ్డులో గల చర్చిలో వివిధ చర్చీలకు చెందిన పాస్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా బరియల్ గ్రౌండ్స్ అభివృద్ధికి, పాత చర్చీల మరమ్మతులకు, కొత్త చర్చీల నిర్మాణాలకు నిధులను కేటాయించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కార్పొరేషన్ ద్వారా విడుదల చేసే స్కాలర్‌షిప్‌లను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అదేవిధంగా సివిల్స్, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిషప్ మహాఘణ ధమన్‌కుమార్, రెవరెండ్ ఫాదర్ అల్లారెడ్డి, ఫాదర్ బాల, బ్రదర్ ఇన్నా, పాస్టర్లు క్రిస్టఫర్లు, ఎ.జోసఫ్, బాలస్వామి, కిరణ్, క్రిస్టియన్ నాయకుడు పసల శౌరయ్య, ఎన్‌డీఎస్ఎస్ డైరెక్టర్ ఆర్. చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

'యూ సీటింగ్'తో ఆత్మవిశ్వాసం

- దామెర బీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో అమలు



దామెరబీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో యూ సీటింగ్‌లో కూర్చున్న విద్యార్థులు

మర్రిగూడ, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో యూ సీటింగ్ విధానాన్ని అమలు చేశారు. ఉపాధ్యాయులు శుక్రవారం విద్యార్థులను యూ ఆకారంలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ యూసీటింగ్ విధానం బాగుందని, ముఖ్యంగా తరగతి గదిలో కృత్యాధార బోధనకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. పిల్లల్లో అసమానతలు తొలగిపోయి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టీచర్లు వై.మంజులత, వెంకట్‌కుమార్‌నాయక్, శ్రీనివాస్, మీనా పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో



తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

కట్టంగూరు, జూలై 18(ఆంధ్రజ్యోతి): కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డీఈవో భిక్షపతి అన్నారు. మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గుణాత్మక విద్య అమలు, విద్యార్థుల స్థాయిని అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం వంట గదిని పరిశీలించారు. భోజనం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు. అంతకు ముందు కలిమెరలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో వెంట ఎంఈవో అంబటి అంజయ్య, కేజీబీవీ ఎస్‌వో నీలాంబరి, కలిమెర పాఠశాల హెచ్‌ఎం నర్రా సరళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇన్‌స్పైర్- మనక్

నల్లగొండటౌన్: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి ఇన్‌స్పైర్- మనక్ అవార్డులు ఉపయోగపడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి అన్నారు. ఇన్‌స్పైర్- మనక్ అవార్డుల కోసం ఆన్‌లైన్ నామినేషన్ ప్రక్రియపై డైట్ కళాశాలలో శుక్రవారం సైన్స్ ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల నుంచి సేకరించిన ఉత్తమ ఆలోచనలను ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులు ఆగస్టు 6వ తేదీలోపు ఇన్‌స్పైర్ యాప్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఇన్‌స్పైర్- మనక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో నవమి ఫౌండేషన్ శ్రవణ్, జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి, జిల్లలోని సైన్స్, గణిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'బనకచర్ల'పై ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నల్లగొండరూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రితో నిర్వహించిన చర్చలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టుపై కొన్ని నిర్ణయాలు జరిగాయని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ మంత్రి రామానాయుడు ప్రకటన చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై సమావేశం జరిగి ఉంటే ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, రాష్ట్రానికి వరద, మిగులు జలాలపై స్పష్టమైన వాటాలను తేల్చాలన్నారు. కేంద్రంలోని బీజేపీ రాష్ట్రాల మధ్య వివాదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ఆ బిల్లును రాష్ట్రపతి, కేంద్రప్రభుత్వం ఆమోదిస్తున్నారా.. లేక వ్యతిరేకిస్తున్నారా అనే స్పష్టత ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రియాంకగాంధీని తీసుకొచ్చి మేనిఫెస్టో ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 18 నెలలవుతున్నా ఉద్యోగ క్యాలెండర్ ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, లేకపోతే నిరుద్యోగులు చేసే ప్రతీ పోరాటానికి సీపీఎం అండగా ఉంటుందన్నారు. కులాంతర వివాహ చట్టం తేవాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో జరిగిన పరువు హత్యకు కారకులైన వారిని శిక్షించాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చి 10 నుంచి 12 గంటల వరకు అమలుచేసి శ్రమ దోపిడీ చేయాలని చూస్తున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా పని గంటలు పెంచి పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని, వీటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డబ్బీకార్ మల్లేష్, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, ప్రభావతి, వి.వెంకటేశ్వర్లు, ఎండి.హాశం, చిన్నపాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శాకంబరీదేవీగా..



నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్‌లో మహేశ్వరి అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో పూజించారు. ఆషాఢ మాసం సందర్భంగా శాకంబరి దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
(ఆంధ్రజ్యోతి-నల్లగొండ కల్చరల్)

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దామరచర్ల, జూలై 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపురం సబ్‌స్టేషన్ పరిధిలో 400 కేవీ విద్యుత్ లైన్ లాగుతున్నందున శనివారం తిమ్మాపురం ఫీడర్, కల్లేపల్లి ఫీడర్, పడమటితండాఫీడర్, తిమ్మాపురం లిఫ్ట్ ఫీడర్ల కింద ఉన్న గ్రామాలకు ఉదయం 8నుంచి సాయంత్రం 6గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ అబ్దుల్లా హబీబ్ శుక్రవారం తెలిపారు.వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్థిక సాయం

హాలియా, జూలై18 (ఆంధ్రజ్యోతి): హాలియా పట్టణానికి చెందిన పోతులపల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంకణాల నివేదితరెడ్డి ఆమె కుటుంబానికి రూ.5 వేలు పం పంచారు. డబ్బులను స్థానిక నాయకుడు నంద్యాల ప్రవీణ్‌కుమార్ ద్వారా శుక్రవారం లక్ష్మమ్మ కుమారుడు రవిశంకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో నంద్యాల వేణు, పిట్టల సైదులు, కొండేటి అశోక్, గోవిందు, మహేష్, వంశీ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● డాక్టర్ అరవింద్, వైద్యాధికారి, నిడమనూరు



ఇంటర్వ్యూ Interview

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిడమనూరు మండల వైద్యాధికారి డాక్టర్ కేవీ అరవింద్ సూ చించారు. ఈ సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధుల నివారణ, ఓపీ సేవలు, మందుల లభ్యత, ఉప కేంద్రాల పనితీరు తదితర అంశాల గురించి ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. (ఆంధ్రజ్యోతి-నిడమనూరు)

ఆంధ్రజ్యోతి: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి చెప్పండి.

వైద్యాధికారి: వర్షాకాలంలో కొత్త నీరు వస్తున్నందున సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయి. జ్వరం, జలుబు, దగ్గు వంటి వ్యాధులతో పాటు డెంగీ, మలేరియా వచ్చే అవకాశం ఉంటుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ఆంధ్రజ్యోతి: వ్యాధుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

వైద్యాధికారి: వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. తాగు నీటిని గోరువెచ్చగా కాచి తాగాలి. నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తపడితే రోగాలకు అడ్డుకట్ట వేయవచ్చు. నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు, ఈగలు వ్యాప్తి చెంది వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: గ్రామీణ ప్రజలకు పీహెచ్‌సీ ద్వారా ఎలాంటి సేవలు అందిస్తున్నారు?

వైద్యాధికారి: మండలంలో పేద ప్రజలకు పీహెచ్‌సీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాము. వైద్యులు, సిబ్బంది పీహెచ్‌సీలో అన్ని వేళలా పేషంట్లకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నాము.

ఆంధ్రజ్యోతి: పీహెచ్‌సీ 24 గంటలు పని చేస్తుందా?

వైద్యాధికారి: 24 గంటలు పని చేస్తుంది. రాత్రి వేళలో కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు.

ఆంధ్రజ్యోతి: సిబ్బంది సమయ పాలన పాటిస్తున్నారా?

వైద్యాధికారి: వైద్యులు, సిబ్బంది నిత్యం సమయ పాలన పాటిస్తూ రోగులకు వైద్య సేవలు అందిస్తున్నాం. పీహెచ్‌సీకి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

రోడ్డుపైనే మురుగు



వీ.టీ.నగర్ బస్టాండ్ నుంచి రోడ్డుపైకి పారుతున్న మురుగునీరు

చింతపల్లి మం డలంలోని వేంకటేశ్వరనగర్(మాల్)లో మురుగు నీరు రోడ్డుపై పారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చేపట్టిన మురుగు కాల్వల నిర్మాణ పనులు పూర్తి కాలేదు. దీంతో కాల్వల నుంచి నేరుగా మురుగు బస్టాండ్ నుంచి గొడకొండ్ల గ్రామ శివారులోకి చేరుతుంది. సాగర్-హైదరాబాద్ రహదారి నుంచి గొడకొండ్లకు వెళ్లే వాహనదారులు రహదారి గుండా వెళ్తూ అవస్థలు పడుతున్నారు. నెలల తరబడి మురుగునీటికి మార్గం ఏర్పాటు చేయకపోవడంతో రహదారి నుంచి నేరుగా ఖాళీ స్థలాల్లోకి చేరుతుంది. అధికారులు స్పం దించి కాల్వల నిర్మాణ పనులు పూర్తి చేసి సమస్య పరిష్కారించాలని స్థానికులు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి- చింతపల్లి)

మందు బాబుల హంగామా



కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా పడేసిన మద్యం సీసాలు (ఫైల్)

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మందుబాబుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. విచ్చల విడిగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి భయాందోళనకు గురి చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా, పీహెచ్‌సీ వెనకాల, సీసీ తండాకు వెళ్లే దారిలో పశువుల సంతలో పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం తాగి సీసాలో అక్కడే వదిలేస్తున్నారు. కొందరు మద్యం సీసాలను పగులగొట్టడంతో దారి గుండా వెళ్లే పాదాచారులకు పగిలిన సీసాలు గుచ్చుకుంటున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులు సాయంత్రం వేళ తమ సిబ్బందితో గస్తీ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-కొండమల్లేపల్లి)

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



మిర్యాలగూడ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూలై 18(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు శుక్రవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు-2025లో భాగంగా స్థానిక ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ మహిళా సంఘాలకు స్త్రీ నిధి రుణాలు పంపిణీ కార్యక్రమంలో డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. బ్యాంకు రుణాలు స్త్రీ నిధి రుణాల కింద 568 సంఘాలకు రూ.54.83 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులకు అదనపు జీవనోపాధికి స్వయం ఉపాధికి ఎంటర్‌ప్రైజెస్ కింద గత ఆర్థిక సంవత్సరం 2,167 మంది సభ్యులకు రూ.31.25 కోట్లు స్త్రీ నిధి రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. అలాగే 2,410 మంది సభ్యులతో 241 కొత్త సంఘాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 11,454 మంది విద్యార్థులకు యూనిఫామ్ కుట్టిచ్చిన 75 మంది సంఘ టైలర్లకు దాదాపుగా రూ.17 లక్షలు ఉపాధి కల్పి ంచబడినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 139 ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి రూ. 3.37 కోట్ల విలువగల పనులను మహిళల ద్వారా చేయించడం జరిగినట్లు చెప్పారు. ప్రమాద బీమా ద్వారా 4 గురు సభ్యులకు రూ. 40 లక్షల అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శర్మ, జిల్లా సమాఖ్య కోశాధికారి, మేడిపల్లి ఎండీవో రమేష్, మహిళా సంఘాల ప్రతినిధులు నవ్య, జ్యోతి, అపర్ణ, నాగమణి, నాగమ్మ, సావిత్రమ్మ, జి.కృష్ణమూర్తి, ఝాన్సీ, దిలీప్‌కుమార్, శేషయ్య, ని జాముద్దీన్, హైమావతి, నాగేంద్రమ్మ, మల్లీశ్వరి, స్త్రీ నిధి మేనేజర్ సుధాకర్ పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి సంఘాల బలోపేతానికి కృషి

హాలియా : ఇందిరా మహిళా శక్తి సంఘాలను ఆర్థికంగా బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా ఓ ఫంక్షన్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొని మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలోని 4,190 సంఘాలకు దాదాపుగా రూ.4 కోట్ల వడ్డీ లేని రుణాలు, అలాగే 53 సంఘాలకు రూ. 90,54,000 రుణాల బీమా, ప్రమాద బీమా, 253 సంఘాలకు 42,49,000 వేల బ్యాంక్ లింకేజీ రుణాలు, స్త్రీ నిధి రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రవణ్‌కుమార్, డీపీఎంలు రామలింగయ్య, వీరయ్య, ఆయా మండలాల ఏపీఎంలు కళావతి, అశోక్‌కుమార్, లక్ష్మీనారాయణ, నర్సింహ, యాదయ్య, శ్రీలేఖ, సిబ్బంది నర్సింహాచారి, యాదయ్య, సైదయ్య, బాలునాయక్, విజయకుమార్, శేఖర్ పాల్గొన్నారు.

దేవరకొండలో వర్షం



దేవరకొండలో కురుస్తున్న వర్షం

దేవరకొండ, జూలై 18(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డివిజన్‌లో గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు వర్షం కురిసింది. దీంతో పత్తి రైతులు కొంత ఊరట చెందారు. డివిజన్‌లోని నాంపల్లి, చింతపల్లి, కొండమల్లేపల్లి, పీఏపల్లి, చందంపేట, డిండి, నేరేడుగొమ్ము, దేవరకొండ మండలాల్లో 1.40లక్షల ఎకరాల్లో రైతులు పత్తి విత్తనాలు సాగుచేశారు. వర్షం కురవక పోవడంతో పత్తి మొలకలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. నీటివనరులు ఉన్న రైతులు స్ప్రింక్లర్లతో నీరు అందిస్తూ పంటలను కాపాడుకుంటున్నారు. వర్షం కురవకపోవడం, ఎండవేడిమి అధికం కావడంతో రైతులు, ప్రజలు ఆందోళన చెందారు. గురువారం రాత్రి నుంచి వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. నేరేడుగొమ్ము మండలంలోని కృష్ణాపరీవాహక ప్రాంతానికి నీటిమట్టం పెరిగింది.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకారపు నరేష్

హాలియా, జూలై18 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో బీఆర్ఎస్, కాం గ్రెస్ రెండూ దొందూ దొందేనని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ ఆరోపించారు. హాలియాలో శుక్రవారం ఏర్పాటు చేసిన సంఘం డివిజన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఫీజుల బకాయిలు చెల్లించలేదన్నారు. పైగా ఆర్థిక పరిస్థితి బాగా లేదని ప్రభుత్వం బుకాయిస్తుందని ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ పథకానికి సవరణలు చేసి ముందు విద్యార్థులు డబ్బులు పెట్టి చదువు కోవాలని, తర్వాత ఫీజు రీయింబర్స్ వేస్తామని వాదిస్తోందన్నారు. తక్షణమే ప్రభుత్వ విద్యారంగ సమస్యలు, పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. విద్యారం గ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 23వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్, డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్, సాయి, వర్షిత్, శివ, నరేష్, ఇమ్మానియల్, నరేష్, బ్రహ్మ, నాగరాజు పాల్గొన్నారు.

త్వరలో పురుషుల వృద్ధాశ్రమం ప్రారంభిస్తాం

దేవరకొండ, జూలై 18(ఆంధ్రజ్యోతి): దేవరకొండలో పురుషుల కోసం వృద్ధాశ్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు ఆశ్రమ నిర్వాహకురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నర్సింహ, అంకం చంద్రమౌళి శుక్రవారం భవన నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. ఇప్పటికే దేవరకొండలో మహాలక్ష్మి మహిళ వృద్ధుల ఆశ్రమ కొనసాగిస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటు పురుషుల కోసం 12 గదులతో ఆశ్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. భవన నిర్మాణం పూర్తి కావస్తుందని, త్వరలో భవనాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. భవనాన్ని పరిశీలించినవారిలో విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు వీరయ్య, మౌలానా, లక్ష్మీనారాయణ, జానకి ఉన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

డిండి, జూలై 18(ఆంధ్రజ్యోతి): వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని ఎస్ఐ రాజు అన్నారు. మండల కేంద్రంలోని అంగడిబజార్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై కళాజాత నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. మద్యం తాగి అతివేగంతో వాహనాలు నడపడం వల్ల అత్యధికంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రాంగ్ రూట్‌లో వెళ్లరాదని తెలిపారు. బైక్ నడిపేవారు హెల్మెంట్ ధరించి పోలీస్ నిబంధనలు పాటించాలని కోరారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



దేవరకొండ 19వ వార్డులో మొక్కలునాటి మాట్లాడుతున్న కమిషనర్ సుదర్శన్

దేవరకొండ, జూలై 18, (ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటి సంరక్షించాలని మునిసిపల్ కమిషనర్ సుదర్శన్ సూచించారు. శుక్రవారం డ్రైడే, ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా దేవరకొండ పట్టణంలోని 19వ వార్డులో వనమహోత్సవంపై అవగాహన కల్పించి మొక్కలు నాటారు. మునిసిపాలిటీలో వందరోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా పట్టణంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. దేవరకొండలో 20వ వార్డులో డ్రైనేజీను శుభ్రం చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఏఈ రాజు, మేనేజర్ రాకేష్, శక్రూనాయక్, పాల్గొన్నారు.

ఘనంగా జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



మిర్యాలగూడలో తిప్పన విజయసింహారెడ్డికి కేక్ తినిపిస్తున్న ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్

మిర్యాలగూడ, దేవరకొండ జూలై 18(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ, దేవరకొండలో వేర్వేరుగా ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేశారు. దేవరకొండలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, ముఖ్య కార్యకర్తలకు పంచారు. కార్యక్రమాల్లో ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, దేవరకొండలో గాజుల ఆంజనేయులు, చింతపల్లి సుభాష్‌గౌడ్, టీవీఎన్ రెడ్డి, దస్రునాయక్, వేములరాజు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మిర్యాలగూడ టౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నిపుణ్ అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం ఇస్లాంపురలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామం, యోగా, ధ్యాన సాధనతో ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం టీబీ ముక్త్ భారత్ అభియాన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. దగ్గు, జ్వరం, ఆయాసం, నీరసం, అలసట తరుచుగా వస్తే క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, 30 వయసు దాటిన వారు ప్రతీ ఆరు నెలలకు వైద్యుల సలహాలు స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఘని, ప్రమీల, నాగిరెడ్డి, రామశేషు, అరుణ్, స్వర్ణ, కవిత, శ్రీదేవి, కళ తదితరులు పాల్గొన్నారు.

దత్తాశ్రమంలో ప్రత్యేక పూజలు



సాయిదత్తాశ్రమంలో వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

మిర్యాలగూడ, జూలై 18(ఆంధ్రజ్యోతి): మార్గశిరమాసం అష్టమి తిథి సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ రైల్వేకాలనీలోని ఆలయంలో భక్తులు సామూహిక అనగాష్టమి వ్రతాలు చేశారు. దత్తాత్రేయుడి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దత్తాత్రేయుడు, అనఘాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం భక్తులకు, బంధుమిత్రులకు అన్నప్రసాదం పంచారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్ పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

కొండమల్లేపల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్టు పరిశీలనకు వెళ్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్థానిక చౌరస్తాలో శుక్రవారం కొద్ది సేపు ఆగారు. ఆయనకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉ ట్కూరు వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికిన వారిలో నాయకులు కొర్ర నాగరాజు, రవినాయక్, నీలం శ్రీనివాస్‌యాదవ్, ఉన్నారు.

వైభవంగా గరుడ పల్లకీ సేవ



గరుడ పల్లకిసేవలో పాల్గొన్న భక్తులు

చింతపల్లి, జూలై 18(ఆంధ్రజ్యోతి):వర్షాలు కురువాలని కోరుతూ మండలంలోని గొడకొండ్లలో శుక్రవారం భక్తులు గరుడ పల్లకిసేవ నిర్వహించారు. ఈ సం దర్భంగా గరుడ వాహనాన్ని వివిధ రకాల పూలతో అలంకరించి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్వాల జంగయ్యగౌడ్, ప్రధానార్చకుడు వైద్యుల ప్రవీణ్‌కుమార్ శర్మ, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం

(5వ పేజీ తరువాయి)



బి.శ్రీనివాస రావు, జడ్పీ సీఈవో

వెల్లడిస్తున్నారు. ఎన్నికలకోసం మొత్తం 11,550 మంది అధికారులు, ఉద్యోగులు అవసరం ఉండగా ప్రస్తుతం 9,588మందిని గుర్తించారు. బ్యాలెట్ బాక్సుల విషయానికి వస్తే 2,406 అవసరం ఉండగా, అందుబాటులో 5 ,876 బ్యాలెట్ బాక్సులు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిషత్ సీఈవో బి.శ్రీనివాస రావుతో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు..

ఆంధ్రజ్యోతి: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఏ విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు?

జడ్పీ సీఈవో: షెడ్యూల్, నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఎన్నికల ప్రక్రియ మొదలు పెడతాం. ఇప్పటికే అధికారులు ఉద్యోగులతో సమీక్ష సమావేశాలను నిర్వహించాం. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇప్పటికే సమావేశాలను నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాలకనుగుణంగా ఎన్నికల నిర్వహణను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి: ఎన్ని విడతల్లో పోలింగ్‌ను నిర్వహిస్తారు?

జడ్పీ సీఈవో: జిల్లాలో 33 మండలాలు, 353 ఎంపీటీసీ స్థానాలున్నాయి. ఎంపీటీసీ స్థానాలు అధికంగా ఉన్నందున రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించాం. ప్రభుత్వ ఆదేశాలు, ఎన్నికల సంఘం నిర్ణయాలకు అనుగుణంగా ఎన్నికలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఎన్నికల సిబ్బంది నియామకం పూర్తి చేశారా?

జడ్పీ సీఈవో: జడ్పీటీసీల ఎన్నికకు సంబంధించి ప్రతీ మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను ఆర్వోగా నియమించాం. ఇందుకు సంబంధించి జాబితా సిద్ధమైంది. 3 నుంచి 4 ఎంపీటీసీ స్థానాలకు ఎంపీటీసీ ఎన్నికల కోసం ఒక్కో ఆర్వోను నియమిస్తాం. జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది మొత్తం 11,550 మంది అవసరం ఉంది. ఇందుకు ఇప్పటికే 9,588మందితో జాబితాను తయారు చేశాం.

ఆంధ్రజ్యోతి: ఆర్వోలకు సంబంధించి ఏలాంటి బాధ్యతలు ఉంటాయి?

జడ్పీసీఈవో: ఎంపీటీసీ ఎన్నికలతో పాటు జడ్పీటీసీ ఎన్నికలకు నియమితులైన ఆర్వోలకు పూర్తిస్థాయిలో ఎన్నికల బాధ్యత ఉంటుంది. షె డ్యూల్ వెలువడిన తర్వాత నోటిఫికేషన్ అనంతరం నామినేషన్ల నుంచి మొదలుకొని ఎన్నికల నిర్వహణ, బ్యాలెట్ పత్రాల లెక్కింపు బాధ్యత, గెలుపొందిన వారికి సర్టిఫికేట్లు అందించే వరకు ఆర్వోలకే బాధ్యత ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: బ్యాలెట్ పత్రాల ముద్రణకు ఏర్పాట్లు చేస్తున్నారా?

జడ్పీసీఈవో: నామినేషన్ల ప్రక్రియ ముగిసి ఉపసంహరణ తరువాత బ్యాలెట్ పత్రాల ముద్రణ చేస్తాం. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయిలోనే టెండర్లను ఆహ్వానిస్తాం. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాల ముద్రణ చేపడతాం.

ఆంధ్రజ్యోతి: కొత్త ఓటర్లకు ఓటు వేసే అవకాశం ఇస్తారా?

జడ్పీసీఈవో: ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా కొత్తగా ఓటర్లు నమోదైన వారికి కూడా అవకాశం కల్పిస్తాం. ఎన్నికలు షెడ్యూల్ వచ్చే నాటికి కొత్త ఓట్లు నమోదైతే ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తారు. జిల్లాలో ప్రస్తుతం 10,78,335మంది ఓటర్లు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి: ఎన్నికల నిర్వహణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

జడ్పీసీఈవో : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా నిర్వహించేందుకు వివిధ శాఖల సమన్వయంతో పాటు పోలీస్ శాఖ సహకారంతో ఎన్నికలను సజావుగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇప్పటికే ముందుస్తుగా అన్ని చర్యలు చేపడ్తాం. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన విధంగా సిబ్బంది నియామకంతో పాటు వాహనాలను అందుబాటులో ఉంచాం. ఎన్నికలకు సంబంధించి రూట్ మ్యాపును సిద్ధం చేసుకొని పకడ్బందీగా ఎన్నికలను నిర్వహిస్తాం.

పల్లెల్లో మొదలైన 'స్థానిక' సందడి

(5వ పేజీ తరువాయి)

అంటూ ప్రభుత్వం సంకేతాలు ఇస్తుండగా, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగం సిబ్బందిని ఆదేశించింది. పార్టీల గుర్తుతో ఎన్నికలకు సంబంధం ఉండడంతో అన్ని పార్టీలు సవాల్‌గా తీసుకుంటున్నాయి. సర్పంచ్ ఎన్నికలకు పార్టీల గుర్తు ఉండదు. అయినా అన్ని పార్టీలు సవాల్‌గా తీసుకుంటున్నాయి. తమ శ్రేణులను సన్నద్ధం చేస్తున్నాయి. ఆశావాహులు తమ అనుచరులతో ఎన్నికలపై తరచూ చర్చిస్తున్నారు. గ్రామాల్లో తమ ఉనికిని చాటుకునేందుకు ప్రజాసేవలో తరిస్తున్నారు.

37 గ్రామ పంచాయతీలు, 15 ఎంపీటీసీలు

పీఏపల్లి, గుడిపల్లి మండలాల్లో 37 గ్రామపంచాయతీలు, 15 ఎంపీటీసీలున్నాయి. 40,244 ఓటర్లు ఉన్నారు. వారిలో 20,115 మంది పురుషులు, 20,129 మంది మహిళలున్నారు.

ఆశావహుల ఆత్రుత

స్థానిక సంస్థల ఎన్నికలకోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడెప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తుందా? అని ఎదురు చూస్తున్నారు. పంచాయతీల పాలన ముగిసి ఏడాదిన్నర గడిచినా, నాటినుంచి గ్రామాల్లో పోటీదారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజలకు చేరువ కావడానికి శుభ, అశుభ కార్యక్రమాల్లో పాల్గొంటూ హడావుడి చేస్తున్నారు. అధికంగా డబ్బులు ఖర్చు పెడుతున్నారు. ఎంత తొందరగా ఎన్నికలు నిర్వహిస్తే అంత వేగంతో రాజకీయ భవిష్యత్‌ను తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.

పాఠశాలలను శుభ్రంగా ఉంచుకోవాలి

దామరచర్ల, జూలై 18(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ బానోతు జవహర్‌లాల్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, గిరిజన గురుకుల కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించి వంటగదిని, పాఠశాల ఆవరణలను పరిశీలించి మాట్లాడారు. వంటగది నుంచి వెళ్లే నీరు మురుగుగా ఏర్పడకుండా ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలని ఆదేశించారు అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకుమెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. ఆయన వెంట ఎంఈవో బాలాజీనాయక్, నాగేశ్వర్‌రావు, ఈసీ శంకర్, ప్రిన్సిపాల్ అరుణ, కవిత పాల్గొన్నారు.